


## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులను ఎంపిక చేయాలి

**ఎంపిక ప్రక్రియలో నిబంధనల మేరకు అత్యంత పారదర్శకత పాటించాలి**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 08, మే 2025 | 16 పేజీలు


# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు**


**పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

వాజేడు/వెంకటాపురం, ప్రభాతవార్త

ఆరు అడుగుల ఆ ప్రజాభిమాని పర్యటన వాజేడు, వెంకటాపురం మండలాలలో ఆద్యంతం అత్యంత కోలాహలంగా సాగింది. శీనన్న అంటూ అభిమానులు,కార్యకర్తలు ఆప్యాయంగా పిలుచుకునే రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాన్వాయ్ వెంట అభిమానులు,కార్యకర్తలు పోటెత్తారు. బుధవారం ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజతో పాటు, పలు అభివృద్ధి పనులకి మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ

2 లో..







## ఘనంగా భద్రకాళి బ్రహ్మోత్సవాల డోలోత్సవం

**అశ్వవాహన సేవ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం లో భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా 2లో..










# అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలుతో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువతో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎడ్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనమును భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి అన్నారు.కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు.పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు.వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.మంత్రి పర్యటన జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలి

మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ అన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గ్రామాల, గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న వేరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి.గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపాదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. లబ్దిదారుడు సరసమైన ధరలో దశలవారీగాఇండ్ల నిర్మాణం చేసుకునేలాప్రతి దశలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని అన్నారు. తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

### కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తుంగూరు ప్రభుత్వ పాఠశాల

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ఘనంగా సన్మానించారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో రెండవ స్థానంలో 100శాతం ఫలితాలు సాధించడం ఉపాధ్యాయుల కృషి ఫలితమే అనీ తెలిపారు. 500 మార్కులకు పైన 11 మంది విద్యార్థులు సాధించరని వారిలో బి.హర్ష 576, వి.సువిన్న రాణి 556, ఎన్.మహేష్543, బి.రామ్ చరణ్ 542, వై.సాత్విక్541, యు.వైష్ణవి536, ఏ నవ కృష్ణ525, జి నావాసాహిత్518, డి.ప్రణీత్517, ఎన్ .రిషి కుమార్512, వై.నవదీప్506 మార్కులు సాధించారనీ ప్రదనోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల కటోర శ్రమ ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల మద్దతుతో ఇంత పెద్ద విజయం సాధించడం సాధ్యమైందని భవిష్యత్తులో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని మంచి స్థాయిలో నిలిచి తమ చదువుకున్న పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకు వస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తి వేయాలి

### సిఎం ముఖ్య సలహాదారుకు విజ్ఞప్తి చేసిన మహంకాళి రాజన్న

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాము లో తెలంగాణ ఆర్టీసి కార్మికులపై, ఉద్యమ కారులపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా పెట్టిన కేసులను మన ప్రభుత్వం ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ముఖ్య సలాహాదారు వేమ్.నరెందర్ రెడ్డి కి జగిత్యాల ఉద్యమకారుడు మహంకాలి రాజన్న విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో స్వయంగా ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్టీసి సమస్యల పట్ల కార్మికులు 2019లో చేసిన సమ్మె కాలంలో పోలీసులు అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. జగిత్యాలలో మూడు కేసుల ద్వారా 43 మంది, ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో అనేక మంది తప్పుడు కేసులతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని ఇలాంటి అన్ని అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి బాధిత కార్మికులను, ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు

### దావ వసంత సురేష్



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.

జగిత్యాల మండలం నెలలు గడుస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేయట్లేదని రైతులతో కలిసి చలగల్ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా జగిత్యాల నియోజకవర్గం లోని తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు బిఆర్ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా లో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కారణంగా చలగల్ మోరపెల్లి తాటిపెల్లి తదితర గ్రామాల్లో కల్లాలో ఉన్న ధాన్యం తడిసింది అకాల వర్షం తో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది కల్లాల్లో ఆరబోసీన ధాన్యం తడిసి పోయింది అకాల వర్షాలు వలన అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు .

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర సచివాలయంలోఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు ని మాజీ సీనియర్ మంత్రి వర్యులు గోడిశెల రాజేశం గౌడ్ కలిసి మాజీ శాసనసభ్యులు మాజీ శాసనమండలి సభ్యుల సంబంధించి ఆరోగ్య చికిత్స సంబంధిత సమస్యల పై అఖిల భారత సర్వీసుల తరహాలో చికిత్స విధానాన్ని అమలు చెయ్యాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందివారితో పాటు మాజీ మంత్రులు సుద్దల దేవయ్య. నేరెళ్ల ఆంజనేయులు గౌడ్ వున్నారు.

## ఘనంగా భద్రకాళి బ్రహ్మోత్సవాల డోలోత్సవం

మొదటిపేజీ తరువాయి

బుధవారం 8వ రోజుకు అమ్మవారికి ఉదయం చతుస్థానార్చన పూర్తి చేసి డోలోత్స వం అశ్వవాహన సేవలు ఘనంగా జరిగాయి. అమ్మవారిని అశ్వ వాహనంపై ఘనంగా ఊరేగించారు. ఈ రోజు ఉభయ దాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం వారు వ్యవహరించారు. పెరిక కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, అతిథులుగా అమరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరిత హోమ్స్ కాలనీ అధ్యక్షులుగా హరికిరణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

హరిత హోమ్స్ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు బుధవారం జరుగగా ఆ కాలనీ అధ్యక్షులు గా భైరం హరికిరణ్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజమల్లయ్య ప్రకటించారు. అలాగే ప్రధాన కార్యదర్శి గా సమిండ్ల రాజేష్, కోశాధికారిగా కాసం రాజశేఖర్, ఉపాధ్యక్షులు గా బీమనాతి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గా ధాత్రిక రాజు, గౌరవ అధ్యక్షులుగా నూనే శ్రీనివాస్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ప్రకటించారు. గౌరవ సలహాదారులుగా రాజమల్లయ్య, రమేష్ నియమితులయ్యారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని ప్రకటించారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మిషన్ శిక్షణ ప్రారంభం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల నగర సేవా ప్రముఖ ఎలగందుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఈరోజు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో మహిళలు మూడు నెలలు ట్రైనింగ్ పొందుతారు.ఆ తర్వాత సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్,జుబీశి నగర ఉపాధ్యక్షులు తవుటు రామచంద్రం, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహకోసాధికారి అనపురం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**కాంటాలైన బస్తాలను మిల్లులకు తరలించాలి.**

**రైతులకు నష్టం రానివ్వొద్దని అధికారులకు ఆదేశం.**

**అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి.**

**ఐకెపి ధాన్యం కొనుగోలు కమిటీల పనితీరు బేస్**

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మే 7 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి జిల్లా గ్రామీణ



అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ డిఎం సురేఖలతో కలిసి సందర్శించారు. భారీగా తరలివచ్చిన ధాన్యాన్ని పరిశీలించి సమీప రైతులతో మాట్లాడారు. అకాల వర్షాల పట్ల ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్లు రైతులు సరిగా సద్వినియోగం చేసుకున్నట్లయితే కాంటాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. ఆరుగాలం రైతన్నలు కష్టించి పండించిన పంటలకు ఎలాంటి నష్టం రానివ్వొద్దనే జిల్లా అధికార యంత్రం శ్రమిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు చెప్పారు. అకాల వర్షాల పట్ల రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంటాలైన ధాన్యాన్ని వెనివెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కమిటీల పనితీరు రికార్డులను నిర్వాణ బాగుందని నిర్వాహకులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభినందించారు. ఇల్లంద మార్కెట్ లో అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు రైతుల సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట డిఆర్డివో కౌసల్య దేవి, ఏపీ డి రేణుకా దేవి, వ్యవసాయ, మార్కెటింగ్ సివిల్ సప్లై మొదలగు శాఖ అధికారులు సంధ్యారాణి సురేఖ డిటి మధు ఏపీఎంలు వేణు సుధాకర్ సీసీలు గోలి కొమురయ్య, తాడూరి రమేష్, ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ, ఎస్ఆర్పి భాగ్యలక్ష్మి ్ర, ఇల్లంద మార్కెట్ కమిటీ సిబ్బంది, నిర్వాహకులు రజిత పద్మ రైతులు తక్కలపల్లి సుధాకర్ రావు, నాంపల్లి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ధాన్యం కొనుగోళ్లలో కోతలకు పాల్పడవదు

*జనగామ, మే 7 ప్రభాతవార్త :*

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో బుధవారం డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్‌తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్య రాకుండా చూడాలని రైస్‌మిల్లర్లను కోరారు. అలాగే ఎక్కడైనా ధాన్యం కొనుగోళ్లలో తరుగు, తదితర అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను సకాలంలో పంపించాలని, సరిపడా లారీలను కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని లారీ కాంట్రాక్టర్స్‌ను ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం చేయరాదన్నారు. ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం తగదన్నారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరాం, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మిద్దెపాక సిద్దులుకు దళితరత్న అవార్డు

*జనగామ, మే 7 ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా విశిష్ట సేవలు చేసిన దళిత నాయకులను గుర్తించి దళితరత్న అవార్డుల పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లాకు చెందిన మిద్దెపాక సిద్దులు దళితుల పట్ల చేస్తున్న సేవ అంకిత భావాన్ని గుర్తించి మిద్దెపాక సిద్దులుకు దళితరత్న అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మిద్దెపాక



సిద్దులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భం జీవితంలో మరువలేని జ్ఞాపకం అన్నారు. నా యొక్క సేవలను గుర్తించి నాకు అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలి

**ఎంపిక ప్రక్రియలో నిబంధనల మేరకు అత్యంత పారదర్శకత పాటించాలి.**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్**

**కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లతో కలసి అధికారులతో సమీక్ష**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ అన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గ్రామాల, గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న



వెరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపాదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. లబ్దిదారుడు సరసమైన ధరలో దశలవారీగాఇండ్ల నిర్మాణం చేసుకునేలాప్రతి దశలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షి ంచాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించబడిఏఈ లను ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఆ తదుపరి త్వరలో నగరంలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారమాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ లో అర్హులు, అనర్హుల జాబితాను సరిచూసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో అనర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఇందిరమ్మ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఆ తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఖర్చులు భారం కాకుండా ఉండేందుకు మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు, మండలాల తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని సోమిడి, వడ్డేపల్లి, దేశాయిపేట ప్రాంతాల్లో వెరిఫికేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎండి విపి గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం వార్త

## జిల్లా ఫర్టిలైజర్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అశోక్

*మల్హర్ రావు, మే 7, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణంలో బుధవారం నిర్వహించిన జిల్లా ఫెర్టిలైజర్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు మరియు ఎరువుల డీలర్స్ అభీష్టం మేరకు 3 సంవత్సరాల కాలపరిమితితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా మహదేవపూర్ కు చెందిన కటకం అశోక్ ను,వ్యవస్థాపక అధ్యక్షుడు గా యాంసాని వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షులు గా తొగరీ.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా మామిడి తిరుపతి, కోశాధికారి గా కందునూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా నలిగేటి సతీష్,కార్యనిర్వహణ కార్యదర్శివొల్లాలరాంబాబు గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కటకం అశోక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న డీలర్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాగద్వేషాలకతీతంగా సంఘం సభ్యుల సాధకబాధలను పరిష్కరిస్తూ సంఘం ఉన్నతి తద్వారా సభ్యుల వ్యాపార అభివృద్ధికి తోడ్పడతానని అశోక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న డీలర్ మార్క రాజేందర్ ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల ఎరువుల, పురుగుమందుల విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## అల్లూరి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గార్ల, మే7 ప్రభాతవార్త:*

మన్యంలో ఆదివాసీ, గిరిజన ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల పరిధి కిష్టాపురం గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించగా, నాయకులు పాక సోమల్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివాసీ, గిరిజన ప్రజల హక్కుల కోసం బ్రిటిష్ ప్రభుత్వ దోపిడికి వ్యతిరేకంగా అడవిబిడ్డలతో కలిసి విలంబులతో యుద్ధంచేసి బ్రిటిష్‌వారిని అడవిల నుండి పారగొట్టారు. గంటదొర, మల్లుదొర లతో కలిసి ఉద్యమాలను చేసి ప్రాణాలను అర్పించిన గొప్ప విప్లవ వీరుడన్నారు. దేశంలో అడవి ఖనిజ సంపదలను కార్పోరేట్ సంస్థలకు అప్పచెప్పాలని ఆపరేషన్ కగారన పేరుతో ఆదివాసీలు, మావోలపై జరుపుతున్న మారణకాండను నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డను రాష్ట్రపతిని చేసి గిరినచట్టాలను, గిరిజనహక్కులను మంటగలిపే విధానానికి వ్యతిరేకంగా ప్రజలు అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సాయిభాస్కర్, చందర్‌రావు, బుజ్జి, శారధ, శాంతి, రాములు, మత్రు, లక్ష్మణ్, తదితరులున్నారు.



# పుట్ట మధు వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి

**మండల అభివృద్ధి**

**కాంగ్రెస్ తోనే సాధ్యం**

**పదేళ్ల అధికారంలో**

**ఎందుకు చేయలేదు**

*మల్హర్ రావు, మే 7, ప్రభాతవార్త*



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కిషన్ రావుపల్లి లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ 16 నెలలు గడిచిన భూపాలపల్లి రహదారి పూర్తి చేయలేదు అని అనడం విడ్డూరంగా ఉందని, ఇదే పుట్ట మధు నాలుగు సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా మరో అయిదు సంవత్సరాలు సహాయ మంత్రి హోదాలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు ప్రశ్నించారు. తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతు భూపాలపల్లి రహదారి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎవరో చెప్తే నేర్చుకునే స్థితిలో మా నాయకుడు లేడని రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖకు డబ్బులు చెల్లించడం జరిగిందని రేపో మాపో శంకుస్థాపన జరిగే రహదారి నిర్మాణ పనుల పై రాజకీయం చేయడం మానుకోవాలని,ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు ఎంత చేశారో ఈ ప్రాంత ప్రజలకు తెలుసు అని,ఆ యొక్క నివేదికను ఓట్ల రూపంలో ప్రజలు వెల్లడించారని ఆయన అన్నారు. బ్రిడ్జిలు కట్టాము అని చెప్పుకునే బిఆర్ఎస్ నాయకుడు కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకంగా కట్టి కూలిపోయిన ఓడేడు వంతెన పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మండల యువజన నాయకుడు మండల రాహుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుండి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ఏకైక నాయకుడు శ్రీధర్ బాబు అని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండలంలోని ప్రతి ఇంటికి చేరువయ్యాయని ఆయన అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించేది లేదని రాహుల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, బండారు నరసింహారావు, పోలం రవి, గాజు తిరుపతి, పోలం మల్లయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన నాయకులుగుమ్మడి సోమయ్య

*మంగపేట మే7, ప్రభాతవార్త*

దేశానికి స్వాతంత్రం తెచ్చిన, దేశానికి స్వాతంత్రం వచ్చాక రాజ్యాంగం రచించిన, ఈ తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన అది కాంగ్రెస్ పార్టీ ఘనతయేనని కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించేలా అంబేద్కర్ కి కాంగ్రెస్ పార్టీ చొరవ చూపింది. ఉప్పు సత్యాగ్రహ దీక్ష క్విట్ ఇండియా ఉద్యమం లతో ప్రజలకు చైతన్యం కల్పించిన మహాత్మా గాంధీజీ నీ చంపింది బీజేపీ అనుబంధ సంస్థ అర్ ఎస్ అస్ వాది. అని మొన్నటి రోజున భారత రాజ్యాంగం ను కించపరిచే విధంగా అహంకార వాక్యాలు చేసిన అమిత్ షా. అని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వినూత్న పథకాలతో అభివృద్ధిలోకీ దూసుకుపోతున్నదని పేదలకు కడుపునిండా అన్నం పెట్టడం కోసమే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మాత్రమే సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంకోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జ్ గుమ్మడి సోమయ్య అన్నారు బుధవారం రోజున రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎం ఎల్ సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి !! స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పైడాకుల అశోకన్న గార్ల సూచనల మేరకు, మంగపేట మండలం లోని వాడగూడెం, కత్తిగూడెం,బ్రాహ్మణ పల్లి, రాజుపేట గ్రామాల్లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు,మండల ఇంచార్జ్ గుమ్మడి సోమయ్య విచ్చేసి గాంధీజీ మరియు అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాల వేసి, రాజుపేట గ్రామం లో వున్నా అంబెడ్కర్ విగ్రహం కు పూల మాలా వేసి ఘన నివాళ్లు



అర్పించి వారు చేసిన త్యాగాల వలనే మనకు స్వాతంత్రం సిద్ధించింది అని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించిందని, వారి విధానాలతో దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగామండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ..జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని, కాంగ్రెస్ పార్టీ కేవలం దేశానికి స్వాతంత్రం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు. అలాగే బాపు గాంధీజీ భారత దేశానికి స్వాతంత్రం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వాతంత్రం వచ్చేదాకా పోరాటం చేశాడని, అలాగే స్వాతంత్రం వచ్చాక భారతదేశానికి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి, అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కి రాజ్యంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యంగాన్ని నిర్మించే స్వేచ్ఛను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని అన్నారు. భారత దేశాన్ని సర్వ సత్తాక, సార్వభౌమధికార, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం అని, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. అలాగే తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని, అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకోబిలోకి వెళ్ళిందని, రాష్ట్రంలో ఉద్యాగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య పరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యగాలు ఇచ్చి యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే ప్రతి పథకం పేదల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ, భూమి ఉన్న వారికి రైతు భరోసా ద్వారా 12000 రూపాయలు పెట్టుబడి సాయం, అలాగే భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ, రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకులతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని అన్నారు.

# హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

*మే 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ కి సమ్మె నోటీసులు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సిఐటియు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు.. కార్మికులు పోరాడి సాధించుకున్న పనిగంటలు కనీస వేతనాలు పని భద్రతకు సంబంధించిన హక్కులకు



ప్రమాదం ఏర్పడిందని దానికోసం సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులతో నింపాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సిఐటియు యూనియన్ నాయకులు ఏ అనిల్, కే కళావతి, కోమల, రజిత, సబీర, పుష్ప, సంధ్య, సదానందం, కర్ణకర్,రమాదేవి, సావిత్రి పాల్గొన్నారు.

# కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

*శాయంపేట, మే 7, (ప్రభాతవార్త*

)కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో ప్రజాస్వామ్య బద్ధంగా శాంతి చర్చలు జరపాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ మేరకు కొమురయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తానని ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతం దండకారణ్యంలో లక్షలాదిమంది సైనిక బలగాలతో వైమానిక దాడులకు పాల్పడుతూ మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలైన ఆదివాసి గిరిజనులను కాల్చి చంపుతూ నిత్యం రక్తపుటేరులు పారిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వెల్లడించారు.గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను,సహజ వనరులను కార్పోరేట్లకు ధారదత్తం చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులుగా ముద్రవేసి అమాయక గిరిజనులను




చంపుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించి ఆపరేషన్ కగార్ నిలిపివేసి దండకార్యంలో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అరికెళ్ల దేవయ్య,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకుడు చింతల భాస్కర్,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ధైనంపెల్లి సమ్మయ్య,ఊదాటి శ్రీను, కూకాటి నాగేశ్వరరావు,వంగరి సాంబయ్య పాల్గొన్నారు.

# మాస్టర్ అక్షిత్‌ను అభినందించిన వరంగల్

*హసన్ పర్తి, మే 7, ప్రభాతవార్త.*

విశ్వ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన వేర్ ది మైండ్ ఇస్ విథౌట్ ఫియర్, అనే రచనను మూడు నిమిషాల 10 సెకన్లలో ఏడు భాషల్లో అనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన అక్షతను బుధవారం నగర సిపి సన్ ప్రీత్ సింగ్ అభినందించాడు. ఈ సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇచ్చిన ప్రశంసా పత్రాన్ని సిపిఐ చేతుల మీదుగా అక్షి త్ అందుకున్నాడు. అక్షి త్ హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దేవేందర్ కుమారుడు కావడం విశేషం.

# వార్త ఎఫెక్ట్ స్పందించిన అధికారులు

*ఐనవోలు,ప్రభాతవార్త*

మిగులు భూమిని మింగేశారు అనే శీర్షికతో ఆదివారం వార్త దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి అధికా రులు స్పందించారు.గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూమితో పాటు ప్రై వేట్ వ్యక్తుల నుండి భూమిని కొను గోలు చేసి గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మి గులు భూములు అన్యక్రాంతం అయ్యాయి.ఈ మేరకు బుధవారం కక్కిరాలపల్లి గ్రామంలో గల ప్రభు త్వ మిగులు భూములను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి,సర్వే యర్ సూరజ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్మల్ కుమార్ లు సంద ర్శించారు. అట్టి భూమిలో ఉన్న పశువ్యర్థల ను తొలగించాలని ఆర్ ఐ,కబ్జాదారులకు సూచించారు..కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సుధాకర్,కృష్ణ తదితరులు ఉన్నా రు.


వార్త
04 May 2025 - Page 3
మిగులు భూమిని మింగేశారు
పంచాయతీ పాలకవర్గాలు లేక
మితిమీరుతున్న కబ్జాదారులు
ప్రభుత్వ భూమిని కాపాడాలని
గ్రామస్తుల వేడుకలు

# అక్రమ వలసదారులను గుర్తించాలి

*హసన్ పర్తి, మే 7, ప్రభాతవార్త.*



మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న వలసదారులను గుర్తించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ లకు సమాచారాన్ని అందించాలని కోరుతూ భాజపా కార్యకర్తలు బుధవారం హసన్ పర్తి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోడివిజన్ కార్పొరేటర్ శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రస్తుతం దేశ భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు అక్రమంగా ఉంటున్న వలసదారులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరాడు.హసన్ పర్తి మండల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల రోహింగ్యా ముస్లింలు ,ఇతర అరబ్ దేశాల నుండి అక్రమంగా చొరబడిన విదేశీయులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వీరి సమాచారాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారపల్లి రామచంద్రారెడ్డి వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి,రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్ ,మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమోళి,మండల ఉపాధ్యక్షులు బలగని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కోయేడ రాజు, శంకర్,మహిళా మోర్చా నాయకులు ఉమాదేవి, సీనియర్ నాయకులు గంట సత్యం,మట్టెడ సుమన్, రాజేందర్, రమేష్, తిప్పన్న, శ్రీనివాస్, రవి, పి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ ను జయప్రదం చేయండి

*మే 7, ప్రభాతవార్త , హన్మకొండ టౌన్ :*



హన్మకొండ టౌన్ : తెలంగాణ సాయుధ పోరాటయోధులు, మాజీ శాసనసభ్యులు దివంగత మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా బుధవారం రోజున హనుమకొండ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.2025 మే 12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూన్న సందర్భంగా కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఎం సిపిఐ (యు) పార్టీ రాష్ట్రం కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ..... వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐ(యు) వ్యవస్థాపకులు,కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని, ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని, అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని గడ్డం నాగార్జున అన్నారు. నిస్వార్థం ఎరుగని ఆయన లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్ని దని, తన నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యా వత్తు రాష్ట్ర ప్రజల సమస్యలను అసెంబ్లీలో ధారాళంగా వినిపించిన గొప్ప వ్యక్తి అని రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి జరపాలని, ఆదివాసి గిరిజనులకు స్వయం పాలన కల్పించాలని, వారి హక్కుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయాలని, రాష్ట్రంలోని అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ గా పేరుగాంచారని, రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో బూటకపు ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ నక్సలిజం ప్రభుత్వ వైఖరి అనే అంశంపై శాసనసభలో రెండున్నర గంటలు ఏకధాటిగా ప్రసంగించి శాంతి పద్ధతుల విషయంలో ప్రభుత్వము భార్గవ కమిషన్ తనదైన శైలిలో ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఓదయ్య జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు , అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అన్నబోయిన ప్రేమలత, పార్టీ సభ్యులు పోకల సుధీర్ విజయ్ అనిత దేవి బుల్లి యూసుఫ్ అరుణ లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి వేడుకలు

*హసన్ పర్తి, మే 7, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో బుధవారం వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక లక్షీ ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్



ప్రోగ్రాం కోఆర్డి నేటర్ చకిలం రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. జగత్ జనని, విశ్వమాత ఆదిపరాశక్తి పార్వతీదేవి రూపమైన వాసవి కన్యకా పరమేశ్వరి నీ ఇష్టంతో కొలిస్తే కష్టాలను తొలగించి, కోరిన కోరికలను తీర్చే దేవతా మూర్తిగా కొనియాడారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పురోహితుల సమక్షంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదర పురవర్ధన్, కోశాధికారి నాగమల్ల మాధవ శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అప్పని శంకర్, క్లబ్ మాజీ అధ్యక్షుడు గౌరీశెట్టి కృష్ణమూర్తి, చిదర కరంచంద్, అనుగం సతీష్ సంద్రు నాగయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు పడగంటి జ్యోతి, సంద్రు నిరోష, కట్కూరి రాధా, అనుఘం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి

**పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆర్మీ దాడి**

**100కు పైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు మరణం.**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**



ములుగు, మే 7, ప్రభాత వార్త : భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్ర చారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో భారత ఆర్మీ పాకిస్తాన్ టెర్రరిస్టుల స్థావరాలపై దాడి ఏదైతే కాశ్మీర్ పెహెల్గాం లో భారత మహిళలల నుదుట సింధూరాన్ని తూడ్చేసిన ఉగ్రవాదులకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు జరిగిన సంఘటనకు ప్రతీక గా సింధూర్ అనే పేరు తో ఉగ్రవాదులపై దాడి చేసిన సందర్భంగా సంబరాలు ములుగు జిల్లా కేంద్రంలో మూడు రంగుల జెండా పట్టుకుని పార్టీలకు అతీతంగా ర్యాలీ నిర్వహించి టపాకాసులు ఆనందంతో పేల్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూ గత 14 రోజుల క్రితం కాశ్మీర్ పెహెల్గాం దాడిలో హిందువులను కిరాతకంగా భారత మహిళలల సింధూరం చెరిపి వేసి అమాయకుల 26 మంది కాల్చిన పాకిస్థాన్ ఉగ్రవాదులపై ఈరోజు భారత త్రివిధ దళాలు సమన్వయంతో ఆపరేషన్ సింధూరంతో పేరున పాకిస్తాన్ 9 ఉగ్రవాద స్థావరాలను , ఉగ్రవాదులపై భారత ఆర్మీ దాడి చేసిందని అన్నారు. ఈ దాడిలో పాక్ అక్రమిత కాశ్మీర్లోని ఐదు స్థావరాలపై పాకిస్థాన్లో నాలుగు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయడం భారత్ ఆర్మీ ఘనత అని అన్నారు. ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ త్రివిధ దళాధిపతులకు స్వేచ్ఛ హక్కులను ఇవ్వడం ద్వారానే ఈరోజు ఈ ఘనత సాధించిందని అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదులను పెంచి పోషించే ప్రభుత్వం కాదని పాకిస్తాన్ ప్రభుత్వం అన్నందుకు నేడు పాకిస్థాన్ లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడిని పాకిస్థాన్ ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుంది అని అన్నారు. ఉగ్రవాద స్థావరాలకు పునాది పాకిస్తాన్ కాదా? అని అన్నారు. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ దేశాలు ఇది ప్రారంభం మాత్రమే పాకిస్తాన్ ఉగ్రవాదులకు హెచ్చరించారు . సింధూర్ ప్రారంభ దశలోనే 100కు పైగా ఉగ్ర వాదులను మట్టిలో పెట్టిన ఘనత భారత దేశ ఆర్మీదని అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పే వరకు భారత ఆర్మీ నిద్రపోదు అని అన్నారు. లష్కరితోహిబా జైషే మహమ్మద్ లాంటి ఉగ్ర కార్యకలాపాలు భారతదేశంలో స్వాధీనం చేసుకోవడం లక్ష ్యంగా ఈ యొక్క ఉగ్ర కార్యకలాపాలు పనిచేస్తుందని అన్నారు . స్థావరాలు పాకిస్తాన్ దేశం ఇస్తుందని అన్నారు. ఉగ్రవాదులతో పాటు మద్దతుదారులను అంతం చేసే వరకు భారత ప్రధాని నిద్రపోదు అని అన్నారు. పహల్గాం దాడికి ప్రతిదాడి ఇంకా ఉంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణా కర్ రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్ ,జిల్లా నాయకులు నగరపు రమేష్, దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, గాదం కుమార్, గట్ల శ్రీనివాస్ మండల నాయకులు హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి

**టీఎన్జీవోస్ జిల్లాకార్యదర్శి మేడి చైతన్య గౌడ్**

**విద్యర్థులు అన్ని రంగాలలో రాణించాలి**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్ల పల్లి రాజేందర్ గౌడ్**

ములుగు, మే, 7 : ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత చదువులు చదివిఅన్ని రంగాలలో రాణించాలనిటిఎన్జీవోస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గౌడ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రం లోని గాంధీ బొమ్మ సెంటర్ లో ని మీటింగ్ హాల్ లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ మరియు ఇంటర్ గౌడ మెరిట్ విద్య ర్థుల కు ఆత్మీయ సన్మానం తో పాటు శిల్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడి చైతన్య గౌడ్. గొల్ల పల్లి రాజేందర్ గౌడ్ లు హాజరై మాట్లాడు తు విద్యార్థులు పట్టుదల తో చదువు కొని ముందుకు సాగాలని అన్నారు.ఎవ్వరు దోసుకొని ఆస్థి చదువు మాత్రమే అని అన్నారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగుండెబోయిన రవిగౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడు తు గత నాలుగు సంవత్సరాలనుండి సంఘం ఆధ్వర్యంలో గౌడ విద్యార్థుల ను ఉన్నత చదువు లో ముందుకు పోవుటకు ప్రోత్సహించడం కోసం విద్యార్థులను సన్మానంతో పాటు సీల్డ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమానంతరం టెన్త్ ఇంటర్ లో మెరిట్ సాధించిన 30 మంది విద్యార్థులను సన్మానం చేసి మెమెంటోస్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ కైరి అనిల్ కుమార్ గౌడ్ మోడం భద్రయ్యగౌడ్ కల్లు గీత కార్మిక సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు చౌవాని స్వప్న గౌడ్ పాలకుర్తి మధు గౌడ్ పాలకుర్తి సాయిబాబా గౌడ్ మెరుగు సుధాకర్ గౌడ్. ముష్నే పెల్లి శ్రీహరి గౌడ్. తో పాటు 40 మంది పాల్గొన్నారు.

# కాటాపురం నుంచి తాడ్వాయి రోడ్డు బాగుపడెదెన్నడొ,,,?

**డబుల్ రోడ్డుకు నిదులు మంజూరైనా సాగనివైనం**

**పనులకు అడ్డుపడిన ఫారెస్టు అధికారులు**


**ఇరుకు రోడ్డుతో ఇబ్బందులేన్నో**

**ఈ ప్రదాన రహదారిపై ప్రమా దాలు.**

తాడ్వాయి ప్రభాతవార్త మే 7



కాటాపురం నుంచి తాడ్వాయి వరకు గలరోడ్డు బాగుండేది ఎన్నడో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయి దాకరోడ్డు పనులకు ప్రభుత్వం నిదులను మంజూరిచేసింది. పనులుచేస్తున్న క్రమంలో ఫారెస్టు అధికారి పనులు నిలివేయించారు. ఇమ్మడిగూఢెం నుంచి మండల కేంద్రం దాక పదికిలోమీటర్ల రోడ్డుపనులను చేయవద్దని ఆపివేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు రోడ్డుమరమ్మత్తులు చేయలేదు. కల్వర్టులు శిథిలావస్తకు చేరుకున్నాయి ఇప్పుడో అప్పుడో కూలేవిదంగా ఉన్నాయి. రోడ్డు ఇరుకుగా ఉన్నందున వాహనాలు ఎదురెదురుగా వస్తె ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డును బాగుచేసిది లేకపోవడంతొ వాహనచోదకులకు ఇబ్బంది కరంగా మారింది. ఇదేరోడ్డు ప్రదాన రహదారి అయింది. తాడ్వాయినుంచి భద్రాద్రి కొత్తగూడెం వెల్లెప్రయాణికులకు ఈరోడ్డే ప్రదానమైయింది. తక్కువదూరం తక్కువ సమయంలొ ప్రయాణికులు వెల్లుతున్నారు. ప్రతీరోజు ప్రయణికులకులు రద్దీగా ఉంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకుని ఫారెస్టు క్లియరెన్స్ చేయించెందుకు చర్యలు చేయట్టాలని పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# వైభవంగా బ్రహ్మంగారి మహోత్సవాలు,,!!

**అన్నారం పెద్దచెరువు వద్ద ఆభయాంజనేయ గుడి ఆవరనలో విశ్వబ్రహ్మణులు పూజా కార్యక్రమం,ముఖ్య అతిథులుగా జిల్లా అద్యక్షులు గాధె అమృతా చారి**

తాడ్వాయిప్రభాతవార్త మే 07



మండలంలోని అన్నారం పెద్దచెరువు వద్ద అభయాంజనేయ గుడి ఆవరణలో బ్రహ్మంగారి మహోత్సవాలు రెండురోజుల పాటుజరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అధితులుగా జిల్లా అద్వలు గాదె అక్షమృతాచారి హజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గ్రామాలలొ నివశిస్తున్న విశ్వబ్రాహ్మణులు పోతులూరి వీరబ్రహ్మంగారి ఉత్సవాలు ఈనెలలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి గ్రామంలోని విశ్వబ్రాహ్మణులు హజరైనందుకు సంతొషం వ్యక్తం చేశారు. లోక ఆళ్యాణం కోసం పోతులూరి వీరబ్రహ్మం గారు రచించిన కాలజ్ఞానం విషయాన్ని గ్రామాల్లోద విస్థరింపచేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణులం తమతమ బాద్యతలను అభివృద్ధి చేసెందుకు కృషిచేయాలని పులుపునిచ్చారు, ఈకార్యక్రమంలొ గ్రామ అద్వడు దేశోజుకోటయ్య, పల్లెర్ల దర్మేంక్షుద్రాచారి, గోవర్ధనాచారి, సాంబయ్య చారి,దేశోజురవీంద్రాచారి, లక్ష ్మణాచారి, వెంకటేశ్వరాచారి, ఆలయపూజారి ఎర్రోజుసత్యనారాయణ చారి, కాయితికృష్ణాచారి, రామాయణం అయ్యగారు, పల్లెర్లనాగార్జనాచారి, సంఘోజుషన్ముకచాసరి, కూరరాజు, కకయితిశివ, వల్లబోజు, పల్లెర్లవివేక్, చాసరీ, నాంపెల్లిరాజుచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవం.

గోవిందరావుపేట ప్రభాతవార్త.

బుధవారం నాడు పసర 163 వ జాతీయ రహదారి, దసరా నిర్వహించే సమీప పరిధిలో ఉన్న, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధన ఉత్సవాలను, ఆలయంలో ఉమ్మడి ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణులు స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర చారి మాట్లాడుతూ, తన కాలజ్ఞానం ద్వారా ప్రపంచానికి భవిష్యత్తులో జరిగే విషయాలను తెలియచెప్పారని వారు తెలిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి మహాయోగి అని, ఆత్మ జ్ఞాన ప్రబోధకుడని, ప్రపంచానికి తత్వ బోధనలు చేసిన జగద్గురు అన్నారు. ఆలయంలో ఈ సందర్భంగా భజన కార్యక్రమాలు నిర్వహించమన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. విశ్వబ్రాహ్మణులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న వెంకటాపూర్లో ముదిరాజుల ర్యాలీ

**ర్యాలీకి ముదిరాజులు భారీ ఎత్తున తరలి రావాలి**

**మెపా ములుగు జిల్లా అధ్యక్షులు లు రాజేందర్**

ములుగు, మే 7, ప్రభాతవార్త :



మేపా వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ గారు మరియు మెపా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రేగుల మొగిలి ముదిరాజ్, బీస రమేష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో, పదివేల మంది ముదిరాజులతో,, మే 25 ఆదివారం రోజున, ముదిరాజుల సింహగర్జన సభ మరియు చైతన్య ర్యాలీ కి సంఘాలకు అధికంగా రాష్ట్రంలో ఉన్న ముదిరాజుల అందరూ ఈ సభలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరుతూ, ముదిరాజుల విద్య, ఉపాధి మరియు రాజకీయ హక్కుల సాధనకై జరగబోయే సింహగర్జన సభకు సంబందించిన, "పోస్టర్ ఆవిష్కరణ" చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు మరియుములుగు జిల్లా మేప అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, జిల్లా నాయకులు రెడ్డి శ్రీనివాస్, నర్ర భద్రయ్య, అల్లం మహేందర్, నర్రా రవిశంకర్ ముదిరాజ్, మారబోయిన శ్రీనివాస్, కవటం మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

**విశ్వజననికి**

**భక్తి శ్రద్ధలతో నీరాజనాలు**

*ప్రభాతవార్త ఏ టుర్ నాగారం:*
మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి మాత జయంతి ఉత్సవాలను స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణ స్థలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల కులదైవం విశ్వ జనని లోకామాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆర్యవైశ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నీరాజనాలు పలికారు ఈ సందర్భంగా అర్చకులు ఎల్లాప్రగడనాగేశ్వరరావు శర్మ ,భాను ప్రకాష్ శర్మలు వాసవి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు , సామూహిక కుంకుమ పూజలు, తమ తమ గోత్రనామాలతో పూజలు నిర్వహించి మంగళ



హారతులు సమర్పించారు అనంతరం ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు అనంతరంభక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని జ్యోతులతో దీపాలంకరణ చేశారు అనంతరం లలితా పారాయణం భజన కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి గంజి రమేష్, కోశాధికారి గుంత రమేష్ ,జిల్లా నాయకులు నూక ప్రభాకర్ ,అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొ లుసాని గౌరిశంకర్ , బచ్చు సత్యనారాయణ ,వెలగందుల మాధవ్ ,గంజి స్వామి , మడుగురి నాగేశ్వరరావు ,శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్, సిరపురపు చంద్రశేఖర్ ,మాదారపు శివప్రసాద్ ,గంజి సాంబశివరావు గందె శివ శంకర్ , బచ్చు చంద్రశేఖర్ , మడుగురి శ్రీనివాస్ , ఉప్పల సాంబయ్య. గుండ రాజు ,అమర సందీప్ ,వెలగందుల నరసింహారావు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మిల్లర్లు ధాన్యం దించుకుంటున్నారు

**మిల్లర్లకు మంత్రి సీతక్క, జిల్లా**

**అధికార యంత్రాంగం చివాట్లు**

**రైతుల ధాన్యం కొనుగోలులో సీతక్క,**

**అధికారులు సీరియస్**

**రైతుల ధాన్యం ఒక్క కిలో కటింగ్**

**చేసిన ఊరుకునేది లేదు**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**జిల్లా రైతుల్లో వెల్లి విరిసిన ఆనందం**

**మిల్లర్లు ధాన్యం కటింగ్ చేస్తే**

**ప్రభాతవార్త కు**

**(9989014761)సమాచారం ఇవ్వండి**

**ప్రభాతవార్త ములుగు**

**విలేకరి ఇందిరాదేవి**



*ములుగు, మే 7, ప్రభాతవార్త :*
ములుగు జిల్లాలో రైతులకు సీఎంఆర్ ధాన్యం కష్టాలు తప్పాయి. ఎట్టకేలకు మిల్లర్లు సిఎంఆర్ ధాన్యమును దించుకున్నందుకు ముందుకు రావడం జరిగింది. రబీ సీజన్ కు మూడు నెలల ముందు నుండేములుగు జిల్లాలో రైస్ మిల్లర్లు సీఎంఆర్ దాన్యం దించుకోవడం కుదరదని రాతపూర్వకంగా రాసిచ్చిన సందర్భంలో మంత్రి సీతక్క సివిల్ సప్లై అధికారులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సీరియస్ గా తీసుకున్నారు. ఒక దశలో ములుగు జిల్లా రైస్ మిల్లర్లపై అధికారులు గుర్రుమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ ఒక గుర్తింపు ఉన్న మంత్రి సీతక్క జిల్లాలోనే సీఎంఆర్ ధాన్యం మిల్లర్లు దిగుమతి చేసుకోకపోవడంతో సీతక్క తో పాటు అధికార యంత్రాంగానికి తలనొప్పిగా మారింది. రైతుల సమస్యను పట్టించుకోకుండా మిల్లర్లు స్వలాభం కోసమే ఇలా చేస్తే సరి అయింది కాదని మిల్లర్లను హెచ్చరించారు. ప్రభుత్వం, రైతుల సమస్యను పట్టించుకోకుండా మిల్లర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లాలోని రైస్ మిల్లర్లలో ఓ వర్గం వారు తాము ధాన్యం దిగుమతి చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కలవడంతో ఆయన సైతం మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అకాల వర్షాలు కురవడం, మంత్రి సీతక్క జిల్లా అధికార యంత్రాంగం మిల్లర్లపై సీరియస్ గా ఉండడంతోములుగు జిల్లాలోని రైస్ మిల్లర్లు రైతుల నుండి సీఎంఆర్ ధాన్యం దిగుమతి చేసుకునేందుకు ముందుకు వచ్చారు. రైస్ మిల్లర్లు మంత్రి సీతక్కను కలిసి ధాన్యం దిగుమతి చేసుకుంటామని తెలుపడంతో ఆమె సైతం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోగత మూడు రోజులుగా మిల్లర్లు రైతుల నుండి సీఎంఆర్ దాన్యం దిగుమతి చేసుకుంటున్నారు. సన్నధాన్యం సాగు వల్ల రబీ పంట సిఎంఆర్ ధాన్యం నూకాయి మిల్లర్లు నష్టపోతారని ఉద్దేశంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి వెనకాడారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మిల్లర్లు నష్టపోయే పరిస్థితి ఉన్నందున వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మిల్లర్లను కాపాడాలని కోరారు. ఒక దశలో రైతుల నుండి సీఎంఆర్ ధాన్యం కొనుగోలు చేయలేమని వారు చేతులెత్తారు. ఈ విషయంపై జిల్లా మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అకాల వర్షాల కారణంగా గత నాలుగు రోజులనుండి రైతాంగం అతలాకుతలమవుతుంది. ఈదురుగాలులు, భారీ వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని రైతాంగం తీవ్ర ఆవేదన చెందారు. జిల్లాలో ప్రధాన నీటి వనరులైన రామప్ప, లక్నవరం సదస్సుల కింద సాగుచేసిన వరి పంట కోతకు రావడం వర్షం కారణంగా కోతలు కోయలేకపోవడం జరిగింది. వరి పొలాలు నూర్పిడి చేసిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి అక్కడ ఆరబెడుతున్న క్రమంలో వర్షాలు కురవడంతో దాన్యం తడిసి ముద్దవుతుంది. ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు నానా యాతన పడుతున్నారు. దీనికి తోడు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు మందకోడిగా సాగుతూ ఉండడం, కాంట అయిన ధాన్యం లారీలలో హనుమకొండ మిల్లర్లకు తరలిస్తున్నారు. లారీలు ధాన్యాన్ని సుమారు వంద కిలోమీటర్ల దూరం తీసుకెళ్లి దిగుమతి చేసి రావడంలో ఆలస్యం అవుతుండడంతో లారీల కొరత ఏర్పడింది. దీనితో రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయే పరిస్థితి నెలకొనడంతో ములుగు జిల్లా మిల్లర్లు పునరా ఆలోచన చేసి ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. రైస్ మిల్లర్లు రైతుల సమస్యలను అర్థం చేసుకొని దాన్యం కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొంటూనే రైతుల ధాన్యము ఒక కిలో కూడా కటింగ్ చేస్తే ఊరుకునే ది లేదని అధికారులు సంబంధిత మిల్లర్లను హెచ్చరించారు. ఇందుకు ములుగు జిల్లా రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతిలో ఎలాంటి కోతలు లేకుండా దించుకునేందుకు సరే అన్నారు. రైతాంగానికి అండగా వార్త దినపత్రిములుగు జిల్లాలో వార్త దినపత్రిక రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుంది. వారి సమస్యలు పత్రిక దృష్టికి రాగానే వెంటనే ప్రచురితం చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి పాటుపడుతుంది. గత కొన్ని ఏళ్ల గా ములుగు జిల్లాలో రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు చేసే ప్రైవేటు వ్యాపారులు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులని ఇబ్బంది చేయకుండా ఏ చిన్న సమస్య ఉన్న పత్రికలో ప్రచురితం చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎన్నో కథనాలను జిల్లా టాబ్లాయిడ్ లో ప్రచురితం చేయడం జరిగింది. మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర్ టిఎస్ ల చొరవతో సీఎంఆర్ ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు సమ్మతించడం జరిగింది. అయితే జిల్లాలో ధాన్యం దిగుమతి చేసుకునే మిల్లర్లు కటింగ్లు చేస్తే వాటి సమాచారాన్ని రైతులు నిర్భయంగా ప్రభాతవార్త (998014761) దృష్టికి తీసుకురావాలని పత్రికా విలేఖరి ఇందిరా దేవి రైతులను కోరారు. రైతుల ధాన్యం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి వారికి న్యాయం జరిగేలా ప్రభాతవార్త కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## ఏటూర్‌నాగారం వార్త

## పశువులముఠా గుట్టురట్టు

**అక్రమంగా తరలిస్తున్న పశువు లు పట్టుబడె,**

**చత్తీష్ గడ్ నుంచి హైద్రాబాద్ కు రవాణా**

**తాడ్వాయిలో వాహనాల తనిఖీలో పట్టుబడె**

**రెండువాహనాల్లో 50 పశువులు అక్రమరవాణా**

**చేస్తున్న ముఠా సబ్బులు.**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 07*



అక్రమంగా చత్తీష్ గడ్ రాష్టం నుంచి హైద్రాబాద్ కు తరలిస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడెను ,మండల కేంద్రమైన తాడ్వాయిలో పోలీసులు వాహనాల తనిఖీచేస్తున్నారు. ఈక్రమంలో రెండులోలోరా వహనాలు వచ్చి ష్టేషన్ ముందు ఆగాయి పోలీసులు వెల్లి ఆవాహనాలను తనిఖీచేయగా అందులో ట్రాలీనిండా పశువుల దూడలు కాళ్లుకట్టి ఉన్నాయి. వాహనంలో ఉన్నడ్రైవర్లు, క్లీనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఊరినుంచి వస్తున్నది ఎక్కడి నుంచి ఎక్కడికి వెల్లుతున్నది విచారణలో వెల్లడించారు. చర్ల ఏరియాకు చెందిన కొందరు గ్రూపులుగా ఏర్పడి పశువులను అక్రమంగా తరలిస్తూ సోమ్ముచేసుకుంటున్నట్లు తెలిపారు. పశువుల అక్రమంగా తరలింపు దందాను గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న పశువుల వ్యాపారం పట్టుబడటం తో గుట్టురట్టయిందని తెలిపారు. ఈవ్యాపారం చేసెవ్యక్తులు పోలీసులకు పట్టుబడటం మూలంగా మిగతాగ ఎన్నిగ్రూపులు ఉన్నాయె తెలిసిందన్నారు. ప్రతీరోజు కూడ ఇదేవిదంగా పశూవులు అక్రమ రవాణా చేస్తున్నట్లు వెల్లడయిందన్నారు. పశువుల అక్రమరవాణా వ్యాపారం బయటపడిందని పోలీసులు తెలిపారు చత్తీష్ గడ్ నుంచి వాహనాలలో హైద్రాబాదు ముంబాయి వంటి పెద్ద పెద్ద నగరాలకు తరలు తున్నట్లు తెలిపారు. నలుగూరి వ్యక్తులపై కేసునమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

*మంగపేట మే7, ప్రభాతవార్త*



మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం శ్రీ సీతారామ దేవాలయం లో వాసవి మాత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే మండలం లోని వివిధ గ్రామాల ఆర్య వైశ్య బంధువులు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ వాసవీ మాత కు వ్రతాలు కుంకుమ పూజలు అభిషేకాలు అర్చనలు చేయటం జరిగింది. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఆనంతుల క్రిష్ణమూర్తి మంగపేట మండలం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి కనకారావు ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవి గుప్తా కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్ వివిధ గ్రామాల వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*
మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన మునిగంటి తిరుపతి రెడ్డి (42) బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై జక్కుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి రెడ్డికి పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయని, ఆరు సంవత్సరాల క్రితం డిస్క్ ఆపరేషన్ కావడంతోపాటు కిడ్నీలు ఫెయిల్ అవడం, షుగర్ మరియు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. సోమవారం అతని భార్య కీర్తన, కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి ఊరికి వెళ్లగా మంగళవారం ఉదయం 7:30 నిమిషాల వరకు తిరుపతి నిద్ర లేవలేదని తన కుమారుడు చూడగా ఉరివేసుకుని కనిపించగా చుట్టూ ప్రక్కల వారికి సమాచారం ఇవ్వగా వారు పోలీసులకు సమాచారం అందించారని అన్నారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

# రైతుల వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త

రైతుల వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన నేతృత్వంలో ఎంసిపిఐయు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల



ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బలాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరి ధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్‌లతో పాటు రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## డేంజర్ జోన్ లోని ఇళ్లను సేకరించాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు..స్థానిక కాంగ్రెస్ నాయకుల వినతి**

మల్హర్ రావు, మే 7, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో జెన్కో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనుల డేంజర్ జోన్ లోని ఇండ్లను సేకరించి, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపరితల బొగ్గు గనుల ద్వారా డేంజర్ జోన్ లోని ప్రజలు పడుతున్న బాధలను మంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు త్వరలోనే ఉన్నత అధికారులతో డేంజర్ జోన్ సమస్యపై చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, తాడిచర్ల సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మల్క సూర్య ప్రకాష్ రావు, తాజా మాజీఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, మాజీ సర్పంచ్ ధనపనేని అశోకరావు నాయకులు దానపునేని సురేష్ రావు, బొబ్బిలి రాజు గౌడ్, అర్ని ఉదయ్, ఇందారపు ప్రభాకర్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## దేశ మతసామరస్యానికి బంగం వాటిల్లితే ఊరుకోం

నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త



దేశంల మతసామరస్యాన్ని దెబ్బతీయాలని చూసే పాక్ ఆటలు ఇక సాగవని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. పాకిస్తాన్ టెర్రిస్టులు పహల్గాంలోకి అక్రమంగా చొరబడి 26మంది భారతీయులను కిరాతకంగా హతమార్చిన పాక్ టెర్రిస్టుల స్థావరాలను ద్వంసం చేసినందుకు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నల్లబెల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మత సామరాస్యాన్ని దెబ్బతియాలని చూస్తే ఊరుకునేది లేదని, పాక్ ఆటలు ఇక సాగవన్నారు. ఇండియన్ ఆర్మీ జిందాబాద్, పాక్ ఉగ్రవాదం నశించాలి, దేశం సమైక్యత, సమగ్రత వర్ధిల్లాలి అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు మేడిపల్లి రాజు, పాండవుల రాంబాబు, నానబోయిన నరేషన, లక్ష్మణ్, బొడిగె సిద్దు, వైనాల మధు, సద్దాం, బూస కుమారస్వామి, కడియాల క్రాంతి, బొడిగె నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పరికి కోర్నెల్, తడుక అశోక్, రేవూరి నర్సింహారెడ్డి, కోటి, బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి వేణు, నన్నె సాహెబ్, కొనకటి వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను వేగవంతం చేయాలి

దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త

ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తి చేస్తే బిల్లులు మంజూరి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ పునరుద్దరణ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త




విద్యుత్ సిబ్బంది పనుల పునరుద్దరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్ ఆచార్య సూచించారు. బుధవారం విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య మాట్లాడుతూ విద్యుత్‌ను పునరుద్దరించే క్రమంలో పనులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉడాలని సూచించారు. భద్రత కోసం పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా విద్యుత్ వినియోగదారులందరికి భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రథమ చికిత్స సిపీఆర్‌ను సకాలంలో అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సూపరిండెంట్ ఇంజనీర్ కే.గౌతమ్‌రెడ్డి, సేఫ్టిఆఫీసర్ ఏ.ఆనందం, నర్సంపేట డీఈ పి.తిరుపతి, ఏడిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

## గురువును ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త



గురువు అయినా మూస మహ్మద్ సార్‌ను ఘనంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వివిధ విద్యా సంస్థల్లో అధ్యాపకుడిగా పనిచేస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా తన వంతుగా సమాజం, విద్యార్థుల కోసం నిరంతరం తపన పడుతూ యువతకు ఉపయోగపడే విధంగా లాభాపేక్ష లేకుండా బోధిస్తూ అందరికీ స్ఫూర్తి దాతగా నిలిచారు. వారు బోధించిన బోధనలు నేటి యువత, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అందుచేత మూసా మహ్మద్ సార్ ఎక్కడ కనపడిన విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానం చేస్తుంటారని, ఇప్పటికి వందకు పైగా సన్మానాలు అందుకున్నారని, విద్యార్థులు ఈ విధంగానే తన గురువును సన్మానించి తమ విద్య, జీవితంపై వారు చేసిన కృషికి ఈ విధంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## అయిల్ ఫామ్ తోటలతో అధిక దిగుబడులు

దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త



రైతులు అయిల్‌ఫామ్ తోటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఉద్యానవన అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో రైతు బుస్సారి బాబురావు ఆయిల్ ఫామ్ తోటలలో క్షేత్రీయ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో మెలుకువలు పాటించాలన్నారు. అంతర్ పంట సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రిప్ ఎలా వాడాలి పురుగుల నియంత్రణ, ఎలుకల నియంత్రణ, జనుము వేయడం కలిగే లాభాలపై వివరించారు. మెగ్నిషియం లాంటి పోషకాలు వేయాలన్నారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అధికారి అనిల్, కంపెని ప్రతినిధులు రాజమౌళి, శ్రీనాథ్, రైతులు, బాబురావు, జయపాల్‌రెడ్డి, మోహన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై దృష్టిపెట్టాలి

**-జిల్లా ఉద్యానవన శాఖాధికారి సంగీత లక్ష్మి**

చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

ఎప్పటికి సాగు చేసే పంటలకు బదులు రైతులు ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారిని సంగీతలక్ష్మి అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో రైతులు పోతు శంకర్, పండుగ నరేందర్‌ల ఆయిల్ ఫామ్ తోటలను బుధవారం సందర్శించారు. అలాగే పంటల సాగు లాభాలు వంటి అనేక అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంటలతో రైతులు ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉందన్నారు. ఇప్పటికే ఎంతో మంది రైతులు ఈ పంటలు వేశారన్నారు. అలాగే రైతులు పంట మార్పిడి విధానం చేయడం ఎంతో మంచిదన్నారు. అలాగే పంటల సాగు ఎరువుల వినియోగం వంటి పలు విషయాలపైన ఇతర అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సాంకేతిక అధికారి రాకేష్, ఉద్యాన అధికారి తరుణ్, ఆయిల్ ఇండ్రస్టీ జనరల్ మేనేజర్ సతీష్, నారాయణ, వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ క్షేత్ర అధికారి వినోద్, ఏఈవో శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయండి

**బల్దియా కమిషనర్**

**డా.అశ్విని తానాజీ వాకడే**

**టౌన్ ప్లానింగ్**

**అధికారులతో సమావేశం**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్ లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియా కు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తు దారులకు క్రమబద్ధీకరణకు చెందిన ప్రొసీడింగ్ లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తం గా శిథిలావస్థ లో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని సూచించగా, ఇప్పటివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు. బడా భవనాలలో ఉన్న సెల్లార్ లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగింపు, ఖాళీ చేయించాలని సెల్లార్ లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్ లుమొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందుబాటులో ఉంచాలని, టిజి బిపాస్ లో బిల్డింగ్ పర్మిషన్ లను నిర్దిష్ట గడువు లోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి లు శ్రీనివాస్ రెడ్డి రజిత ఖలీల్ నస్రీన్ టి పి ఎస్ లు రోజా రెడ్డి సుమన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## నేత్రదానం చేయండి ఇరువురికి కంటి చూపు ప్రసాదించండి

**సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ప్రతి ఒక్కరూ తన మరణాంతరం నేత్రదానం చేసి ఇరువురికి కంటి చూపు ప్రసాదించాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం వరంగల్,పాపయ్యపేట చమన్ నివాసి నేత్రదాత కీ.శే.సింగారపు అశోక్ సంస్మరణ సభ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ నేత్రదాత కీ,శే సింగారపు అశోక్కుటుంబానికి అభినందనలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ యం. భీష్మాచారి..యం,నరహరి తదితరులు నేత్రదాత సింగారపు అశోక్ సంస్మరణ సభను వారి నివాసం వరంగల్ ,పాపయ్య పేట చమన్ లో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా, అతిథులుగా జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి. పాల్గొని అవయవ ,శరీర,నేత్ర. దానాలపై అవగాహన కల్పించి, అభినందన జ్ఞాపిక అందజేయడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య సరస్వతి, కుమారుడు కోడలు సురేష్ అనూష, కూతురు అల్లుడు స్రవంతి కిరణ్ లకు ,.. సహకరించిన చెరుకు సదానందం కు,సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాల కన్వీనర్ దళపతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శంకర్రావు,ప్రధాన కార్యదర్శి సదానందం ,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్, తదితరులు అభినందించారు.

## నగరానికి రాష్ట్ర హౌసింగ్ ఏం డివిపి గౌతం

**స్వాగతం పలికిన నగర మేయర్, కమిషనర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన నిమిత్తం బుధవారం నగరానికి చేరుకున్న రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భం గా 14వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల దరఖాస్తుల స్థితిగతులు క్షేత్రస్థాయిలో ఎండి తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో , కమిషనర్ కార్పొరేటర్ సులోచన, వరంగల్ జడ్పి సిఈఓ రామ్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

*జనగామ కల్చరల్, మే 7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కేంద్రంలో శ్రీసంతోషిమాత ఆంజనేయ స్వామి దేవస్థానం లో కొలువైన కాలజ్ఞాన కర్త విశ్వబ్రాహ్మణ కులదైవం అయినటువంటి శ్రీ గోవిందామాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన( జయంతి) మహోత్సవాన్ని బుధవారం అంగరంగ మహా వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారు అమ్మవార్ల విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు పారునంది శ్రీనివాస్ శర్మ అభిషేకము అలంకరణ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు విజయ నరసింహచారి దంపతులు కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు అనిత-సాంబాచారి దంపతులు, ఉపాధ్యక్షులు బత్తోజు మహేశ్వరి సిద్ధిరాములు దంపతులు, అలాగే సంఘ పెద్దలు మైలారం రేణుక దామోదరచారి దంపతులు, చెల్లోజు కీర్తన నవీన్‌చారి దంపతులు, మంద్రోజు ఉమారాణి కర్ణాకర్ దంపతులు, కాసోజు జ్యోతి సంతోష్ దంపతులు, ముమ్మాడి సంతోషిని గణేష్ దంపతులు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## ప్లానిటోరియం, కౌన్సిల్‌హాల్ పునరుద్ధరణ

**పనులలో వేగం పెంచండి:వరంగల్**

**నగర మేయర్ గుండు సుధారాణి**

**ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ పనుల**

**పురోగతిని క్షేత్ర స్థాయి లో పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ లలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్లానిటోరియం తో పాటు కౌన్సిల్ హాల్ లో జరుగుతున్న పనులను ప్రత్యక్షం గా పరిశీలించి సమర్ధవంతంగా పూర్తి చేయుటకు మేయర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ప్లానిటోరియం లోపల కొనసాగుతున్న ఇంటీరియర్ పనులను పరిశీలించిన మేయర్ ప్లానిటోరియం లోపలి ఆవరణ లో పిల్లలలో విజ్ఞాన తృష్ణ ను పెంచేలా ఏమి చేస్తే బాగుంటుందో సూచించాలని బిర్లా ప్లానిటోరియం టెక్నికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.75 మంది షో ను ఒకేసారి వీక్షి ంచడానికి వీలుగా రూపొందించాలని మేయర్ సూచించారు. కౌన్సిల్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ హాల్ పక్కన నిర్మించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. అనంతరం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసే టైల్స్ నమూనా లను ఈ సందర్భం గా మేయర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ శ్రీనివాస్ ఈ ఈ రవికుమార్ ఏ ఈ రాగి శ్రీకాంత్ బిర్లా ప్లానిటోరియం (హైదరాబాద్) టెక్నికల్ అధికారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రకాళి బ్రహ్మోత్సవాల డోలోత్సవం

**అశ్వవాహన సేవ**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం లో భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం 8వ రోజుకు అమ్మవారికి ఉదయం చతుస్థానార్చన పూర్తి చేసి డోలోత్స వం అశ్వవాహన సేవలు ఘనంగా జరిగాయి. అమ్మవారిని అశ్వ వాహనంపై ఘనంగా ఊరేగించారు. ఈ రోజు ఉభయ దాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం వారు వ్యవహరించారు. పెరిక కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, అతిథులుగా అమరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ధామెరలో బయటపడ్డ నంది విగ్రహం

**తండోపతండాలుగా తరలివస్తున్న గ్రామస్తులు**

**సంతోషం వ్యక్తం చేసిన మద్దే అన్నయ్య ( ఆటో )**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి*



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో బుధవారం రోజున దామెర గ్రామంలో పెళ్లి కోసం మధ్య సంపత్ సంబంధించిన చెట్లను తొలగిస్తున్న క్రమంలో అతి పురాతనమైన నంది విగ్రహా న్ బయటపడడంతో గ్రామ స్తులు తందోపతండాలుగా వచ్చి తిలకించారు అనంతరం పూజలు చేసి నంది విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టుచు నంది విగ్రహానికి మొక్కడం ప్రారంభించారు ఈ సన్నివేశాన్ని చూసిన గ్రామస్తులు మద్దే అన్నయ్య వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసి నారు ఈ కార్యక్రమంలో . మద్దే అన్నయ్య కుటుంబ కుటుంబ సభ్యులు సమ్మక్క సారక్క భక్తులు గూడెపు రవి ఉమ్మ గోని రాకేష్ కాయగారు (కాడారి )కాయగూరల సూరమ్మ వెంకటయ్య ఇంటి వద్ద భయ్టపడంతో ఈ విగ్రహాన్ని శంకుస్థాపన చేసి పూజిస్తామని ఈ సందర్భంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ రోడ్డబోయిన సురేష్ తదితర గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసి విగ్రహానికి పూజలు చేస్తున్నారు ఈ యొక్క విగ్రహాన్ని వరంగల్ లోని పురావస్తు శాఖకు నివేదికను పంపిస్తున్నట్లు వారు అన్నారు...




# భారత సైన్యం పిలిస్తే వెళ్లడానికి సిద్ధం

**- విశ్రాంత సైనిక దళం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పహల్గాంలో జరిగిన పాశవిక చర్యకు ప్రతీకార చర్యగా భారతసైన్యం ఉగ్రస్థావరాలపై దాడి చేసి మట్టుపెట్టిన సందర్భంగా భారత వీర సైన్యానికి విజయకేతనం తెలియజేస్తూ వారికి సంఘీభావంగా బుధవారం ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశ సార్వభౌమత్వానికి రక్షణకి అండగా నిలబడాలని అది మన కర్తవ్యం గా భావించాలని విశ్రాంత ఆర్మీ సైనికుడు రాష్ట్ర విశ్రాంత ఆర్మీ సైనికుల యొక్క సమాఖ్య అధ్యక్షుడు మాచర్ల బిక్షపతి అన్నారు. భారత సైన్యం ఏ పరిస్థితిలోనైనా మా యొక్క అవసరం ఉందని భావిస్తే మేము తప్పనిసరిగా మా యొక్క సేవలను అందిస్తామని మేము మా ఇంటిలో ఒక బ్యాగ్ ఎప్పటికీ రెడీ చేసుకుని సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈసందర్భంగా బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూభారతదేశ పర్యాటకులను అమానుషంగా అమాయక కుటుంబ సభ్యులను క్రూర వ్యక్తులు పాశవిక చర్యలకి కొంతమంది మహిళల యొక్క సింధూరాన్ని దూరం చేయడంతో భారతదేశ సైన్యం వారికి తగినంత త్వరగా బుద్ధి చెప్పాలని ఉద్దేశంతో కేవలం 15రోజుల్లోనే ఆపరేషన్ సింధూర్ పేరుతో సామాన్య పౌరులకి ప్రజలకి ప్రభుత్వానికి ఎటువంటి అపాయాన్ని చేకూర్చకుండా కేవలం ఉగ్ర సంస్థలనే గురిచూసి వారి యొక్క స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి అనేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కానీ మనలాగా కాకుండా వారు సామాన్య పౌరులని అమాయక వ్యక్తులని గురి చేసుకుని అనేకమార్లు భారతదేశంలో దాడి చర్యలు చేయడం చాలా దారుణమన్నారు. మన భారతదేశంలో ఇప్పటికే 1947 నుంచి



ఇప్పటివరకు ఎన్నోసార్లు ఉగ్రచర్యలను చేపట్టి మన యొక్క ఓపికని పరీక్షించారు. కాబట్టి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఈ యొక్క ఆపరేషన్ సింధూర్ కాకుండా మొత్తం ఉగ్రవాదాన్ని పాతాళానికి తొక్కే విధంగా మన భారత సైన్యం ప్రస్తుతం ప్రణాళికలను తయారు చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ కూడా మన సైన్యానికి మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. అమెరికా లాంటి దేశాలు కూడా మనకి సహాయాన్ని సహకారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. భారతదేశం ముఖ్యఉద్దేశం దేశంలో శాంతి నెలకొల్పాలని, ఇలాంటి ఉగ్ర స్థావరాలన్నింటిని నాశనం చేయడం ద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని ఈ ఆపరేషన్ సింధూర్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మన భారత వనితల యొక్క సింధూరాన్ని దూరం చేసిన దుర్మార్గులకు గుణపాఠం చెప్పే విధంగా వారి యొక్క సంస్థలు అన్నిటిని నాశనం చేయడం ఆపరేషన్ సింధూర్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అదేవిధంగా మన భారతదేశంలోని ప్రతి పౌరుడు భారతదేశం యొక్క రక్షణకి బాధ్యత ఉన్నతికి భారతదేశము యొక్క సంస్కృతికి ఎప్పుడు పాటుపడాలని తెలుపుతూ ఇలాంటి గర్వించదగ్గ ఉద్వేగభరితమైన రోజుని ప్రతిఒక్కరు సంబరంగా విజయ ఉత్సాహంగా ఒక పండుగలాగా జరుపుకోవాలని అది ఒక భారతీయునిగా కర్తవ్యం గా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ యొక్క విజయ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం జనగామ చౌరస్తా నందు విజయోత్సవాలను సంబరంగా జరుపుతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఒక విజయ ఉత్సవమని, భారత దేశ పౌరునిగా గర్వించదగ్గ విషయమని, ఇలాంటి ఉద్వేగ భరితమైన రోజును మనం మన పుట్టినరోజు కంటే ఘనంగా జరుపుకోవాలని, అది మన కర్తవ్యం గా బాధ్యతగా భావించాలన్నారు. దేశం యొక్క సమగ్రతకు రక్షణకి ఎల్లప్పుడూ ప్రతీభారతీయుడు కట్టుబడి ఉండాలని, అవసరం వస్తే దేశం కోసం మన ప్రాణాలను కూడా పణంగా పెట్టి దేశభద్రత కోసం పోరాడాలని తెలియజేస్తూ బుధవారం జరిగిన ఆపరేషన్ సింధూర్ నందు పోరాడిన భారత సైన్యకు వీర జవాన్లకు అభినందనలు తెలియజేస్తూ పాకిస్తాన్ ఉగ్ర సంస్థలకు గట్టి సవాల్‌ను విసురుతూ భారతదేశ రక్షణ యొక్క స్థాయిని ఎంత గొప్పదో ప్రపంచ దేశాలకి తెలియజేస్తూ ప్రపంచ దేశాల అందరి మన్ననలను పొంది ప్రపంచపటంలో మన యొక్క కీర్తి పతాకాలను పెంచుకుందని తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత సైనికుల జిల్లా సమాఖ్య అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోశాధికారి యూసుఫ్, విశ్రాంత సైనికులు కుమార్ యాదవ్, వెంకన్న, ప్రభాకర్, ఆయుష్మాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్, డాక్టర్ గౌతమ్ రెడ్డి, బద్రీనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యునిస్టు జెండా కష్టజీవులకు అండ

*నర్మెట, మే 7 ప్రభాతవార్త :*



కమ్యూనిస్టు జెండా కష్టజీవులకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. గజ్జెల్లి వెంకటయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల స్థాయి మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో నెలకొన్న పరిస్థితులను సరి చేయాలంటే కేవలం ఎర్రజెండ్లతోనే సాధ్యమని, ప్రధాని మోడీ ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారని అన్నారు. గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగిరేనాడే దేశం ప్రశాంతంగా ఉంటుందని, కార్యకర్తలు సైనికుల పని చేయాలని సూచించారు. అనంతరం 15 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా రెండవసారి పాతూరి ప్రశాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికగా, సహాయ కార్యదర్శిగా మాలో సీతారాం ఎన్నికైనారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పాతూరు సుగుణమ్మ, నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల పార్కింగ్‌లపట్ల పోలీసుల కన్నెర్ర

**-షాపులముందు ఇష్టారాజ్యంగా పార్కింగ్‌చేస్తే చర్యలు తప్పవు**

**- సీఐ దామోదర్‌రెడ్డి**

*జనగామ టౌన్, మే 7 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో షాపుల ముందు వాహనదారులు ఇష్టారాజ్యంగా వాహనాలను పార్కింగ్‌చేస్తూ ట్రాఫిక్ కు అనేక ఇబ్బందులు కలుగచేస్తున్న సందర్భంగా ఇక చర్యలు తప్పవని జనగామ సీఐ దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం షాపుల ముందు ఇష్టారాజ్యంగా వినియోగదారులు వాహనాల పార్కింగ్‌ల పట్ల పలువురు షాపుల యజమానులను హెచ్చరించారు. హోటళ్లు, వైన్స్ షాపులతోపాటు ఇతర నిత్యావసర సరుకుల షాపులు తదితర షాపుల ముందు కార్లు, బైక్‌లతోపాటు ఆటోలు తదితర వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డుపై పార్కింగ్‌చేస్తూ ట్రాఫిక్‌కు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారని, దీంతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వినియోగదారులకు పార్కింగ్ సౌకర్యం కల్పించే బాధ్యత షాపుల యజమానులపై ఉందని, షాపు యజమానులు తగు సిబ్బందిని నియమించుకుని మీ మీ షాపులకు వచ్చే వినియోగదారులు వినియోగించే వాహనాలను రోడ్డుపై నిలుపకుండా చూసుకోవాలని, వారు వారి వాహనాలను మీరు ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేసేవిధంగా చూసుకోవాలని లేనియెడల షాపుల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని సీఐ దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. ఈసందర్భంగా సూర్యాపేట, హైదరాబాద్ రూట్‌లలో ఇష్టారాజ్యంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్‌చేసిన వాహనాల యజమానులకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్‌కుమార్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఎస్ఎస్సీ 2025లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విజయోస్తు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సీ 2025 ఫలితాల్లో రాష్ట్రంలోనే జనగామ జిల్లా మూడవ స్థానంలో నిలవటం ఎంతో గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలోని 129పాఠశాలలు వందశాతం ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, మండలాల నోడల్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేసి, కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో



దోహదపడిందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, ప్రతి విద్యార్థిని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత కూడా హెడ్‌మాస్టర్‌లకు ఉందని, పదో తరగతి తర్వాత విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకోవాలని తికమక పడుతుంటారని, ఆ సమయంలో తమ ఆర్థిక స్థోమత, ఏ రంగంపై గల ఆసక్తి, గిరాకీ వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని జీవన ప్రగతిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదే విధంగా తల్లిదండ్రులు విద్యార్థినులను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం తరపున ఎంతగానో అభినందించారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన 23మంది విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో పాటు సైకిల్ లను బహుమతులుగా అందజేశారు. అలాగే 129మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందించారు. అంతకుముందు ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు పాఠశాలల ఎంఈఓలు, అదే విధంగా ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన పలువురు విద్యార్థినీ విద్యార్థులు తమ సందేశాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డీఈఓ భోజన్న, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, డీవైఈఓ జితేందర్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సంబంధిత సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*నర్సంపేట, మే 7, ప్రభాతవార్త*



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గందం నరేందర్‌కి మున్సిపాలిటీ మేనేజర్ సానిటరి ఇన్స్పెక్టర్‌లకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఐఎఫ్‌టియు డివిజన్ బాధ్యులు ఎలకంటి రాజేందర్, సొఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణలు పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమానులకు, పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందని పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొలగిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా అక్కులను అడగకుండా పోరాటాలను చేయకుండా నిర్భందాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరగడం మూలంగా కార్మిక వర్గం ప్రజానీకం కొనలేని స్థితిలో మిట్టాడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారు. దేశంలో ఉన్న ఖనిజ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ల గత్తగా కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ ఉన్న పరిస్థితి దాపురించిందన్నారు. అందుకోసమే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు అసోషన్స్ ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా నర్సంపేటలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలకు మే 20న బందును పాటించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాలడుగుల రమేష్, గడ్డమీది బాలకృష్ణ, పెరుమాండ్ల రవి, ఏఐసిటియు నాయకులు మార్త నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ పనులను పర్యవేక్షిస్తున్న

### -పిసిసి సభ్యులు పెండెం రామానంద్

*నర్సంపేట, మే 7, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన ద్వారకపేట రోడ్డు 19వ వార్డులో పారిశుద్ధ్య పనులను చేపడుతున్న మున్సిపల్ సిబ్బందితో కలిసి పారిశుద్ధ పనులను పర్యవేక్షిస్తూ వార్డులో అసౌకర్యంగా మిగిలి ఉన్న పారిశుద్ధ పనులను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. సానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

*నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త*



ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నల్లబెల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లుగుప్తా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. పురోహితులు శ్రీనివాస్‌శర్మ పూజా ప్రాంగణాన్ని సంప్రోక్షణ చేసి సకల దేవతనలు ఆవాహనం చేయించిన అనంతరం వాసవి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్‌గుప్తా పాల్గొని మాట్లాడుతూ పాడిపంటలు వ్యాపార వాణిజ్యాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగాలని వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రవాదాన్ని నిర్మూలించి ప్రశాంత ప్రపంచం విలసిల్లాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి మురికి మనోహర్‌రావు, పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్, వాసవి మహిళా మండల అధ్యక్షురాలు గందె శ్రీలత, సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, పుల్లూరి శివప్రసాద్, బుచ్చ రాజయ్య, వెలగందుల వీరయ్య, హరీష్, నీల రమాదేవి, మురికి సంధ్య, గంగిశెట్టి విజయలక్ష్మి, రమాదేవి, పురం కళావతి, రామంచ ధనలక్ష్మి, రాజకుమారి, బచ్చు జ్యోతి స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు

*చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త*



విద్యుత్ భద్రత వారోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ ఎస్ఇ గౌతమ్‌రెడ్డిలు పాల్గొని పలు విషయాలపైన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మెరుగైన విద్యుత్‌ను అందిస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆనందం, ఈఈ తిరుపతి, ఏడిఈలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

*నెక్కొండ, మే 7, ప్రభాతవార్త*



నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ దశమి వాసవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు ఏటేటా నిర్వహిస్తుండడం విశేషం దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో కళ్యాణ మండపంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రీ ఆధ్వర్యంలో అర్చకులు గోపాలకృష్ణమర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు శ్రావణ్‌శాస్త్రి పర్యవేక్షణలో పూజలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కామ్మరెడ్డి సుధాకర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్‌రావు, వాసవి జయంతి ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ప్రతినిధులు దొడ్డ విజయ్, నగేష్, మాజీ సొసైటి చైర్మన్‌లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, భూపతి వీరన్న, నంగునూరు శివయ్య, గందే రాజు, చారుకొండ నరేష్, కన్నెగుండ్ల అశోక్, గుమ్మడపెల్లి లక్ష్మీనారాయణ, రాయిడి లక్ష్మయ్య, బొల్లం పూర్ణంచందర్, శివ, పాలకుర్తి వెంకటేశ్వర్లు, లింగమూర్తి, కొత్తపల్లి రాజు, కర్నాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా గ్రూపులలో అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

*నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త*



సోషల్ మీడియా గ్రూపుల్లో పలు వివాదాలకు దారితీసే ప్రకటణలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నల్లబెల్లి ఎస్ఐ తెలిపారు. వివరాల్లో వెళితే మండలంలోని ముచ్చింపులతండాకి చెందిన గుగులోతు నరేష్‌కుమార్ తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని, అట్టి ఇల్లును ముచ్చింపులతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులే క్యాన్సల్ చేయించారని కాంగ్రెస్ నాయకులను ఇష్టం వచ్చినట్లు బూతు మాటలు తిడుతూ అంతు చూస్తానని బెదిరిస్తూ, ప్రజల మధ్య ఇతర పార్టీల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తూ ప్రజలలోనూ రాజకీయ పార్టీల మధ్య కక్ష్యాలు ప్రేరేపించే విధంగాను, ప్రజాశాంతి భద్రతలకు విగాతం కలిగించే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్న నేపథ్యంలో అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు

*నర్సంపేట, మే 7, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో శ్రీవెంకటేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిసిసి సభ్యులు పెండెం రామానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జి మాజీ ఎంపిటిసి ముత్తినేని వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్‌రెడ్డి, ఐఎన్‌టియుసి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పూజారి సారంగం, పాతరాజు, బాలరాజు, లోడే చిన్న రాజు, వింతల రంగారెడ్డి, గాదెగోని వీరసోమన్న, గాదెగోని అశోక్, షేక్ బాబా, హంసం ప్రశాంత్, పూజారి రాజేష్, వెంకటేశ్వర రైతు సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## యువ వికాసంపై అవగాహన సదస్సు

*దుగ్గొండి, మే 7, ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం యువ వికాసంపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో డా.లెక్కల అరుందతి మాట్లాడుతూ 34 గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు యువ వికాసం కోసం 2300కు పైగా దరఖాస్తులు చేస్తున్నారన్నారు. నేటి నుండి 14 వరకు గ్రామాల వారిగా యువ వికాసం దరఖాస్తులు పరిశీలన చేసి అర్హులను గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, వేణుప్రసాద్, వైనాల రాజు, సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, దిలీప్‌కుమార్, వైనాల యాదగిరి, శ్రీనివాస్, ఎస్‌కే.యాస్మిన్, వాణి.రజిని, స్రవంతి, పులి రఘుపతి, శశిధర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*



పోరు కన్నా... ఊరు మిన్న... అనే ఆదివాసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి జిల్లా పోలీస్ బాస్ శబరిష్ ఐపిఎస్ మరో మారు వివరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకొని హింసాత్మక చర్యలకు లోను కాకుండా కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవనం గడపాలని నిర్ణయించుకున్న ఐదుగురు మావోయిస్టు ధళ సభ్యులు బుధవారం ఎస్పీ ముందు లొంగిపోయారు. ఎస్పీ ముందు లొంగిపోయిన వారిలో...మడవి భీమా, కోమటిపల్లి ఆర్పిసి సభ్యుడు,మడావి.కోస, జెంగిల్ శాఖ సభుయడు కోమటిపల్లి ఆర్పిసి,మడివి భీమా, డీకే ఎ ఎం ఎస్ సభ్యుడు,వంజం ఊర, కోమటిపల్లా ఆర్పిసి సభ్యుడు,వంజం హుంగీ, చైతన్య నాట్యమండలి సభ్యురాలు ఉన్నారు. లొంగిపోయిన ఐదుగురు మావోయిస్టు దళ సభ్యులు అగ్ర నాయకుల ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్రంలో పలు నేరపూరిత ఘటనలలో పాల్గొనడం జరిగిందని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జనవరి 2025 నుండి నేటివరకు వివిధ దళాలలో పనిచేస్తున్న నిషేధిత మావోయిస్టులు 47 మంది పోలీసులు ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు.భారతదేశంలోని అత్యంత మెరుగైన సరెండర్ పాలసీని తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.ధళ సభ్యుల మీద ప్రకటించిన రివార్డు డబ్బును వారు లెంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డిడి రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఏమైనా ఉంటే మెరుగైన వైద్యం అందించే దిశగా సహకారం అందిస్తామన్నారు. పునరావాసానికి తగు తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారుఎల్లవేళలా లొంగిపోయిన మావోయిస్టు గల సభ్యులకు అందుబాటులో ఉంటూ పునరావాసం, వారి బాగోగులకు సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలవడానికి, క్షేమంగా బయటికి వచ్చి కుటుంబ సభ్యులతో గడపడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడంతో పాటు సరెండర్ పాలసీని, పునరావాస పాలసీ అమలుకు తక్షణ చర్యలకు ములుగు జిల్లా పోలీస్ అవకాశం కల్పిస్తున్నదనిఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు వారు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ములుగు జిల్లా పోలీసులు తెలిపారు. ఈ సందర్బంగా లొంగిపోయిన మావోయిస్టు ధర సభ్యులకు ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ అందజేశారు.

## సెల్ పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్‌లో నమోదు చేసుకోవాలి

### మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగింత

### - డీసీపీ రాజమహేంద్రనాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా సెల్‌పోన్‌లు పోగొట్టుకుని సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదుచేసుకున్న 82మంది బాధితులకు డీసీపీ వారి వారి సెల్‌ఫోన్‌లను అప్పగించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినా వెంటనే కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకవచ్చిన సీఈఐఆర్ పోర్టల్‌ను పూరినత వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చునని తెలిపారు. ఒకవేల పోగొట్టుకన్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో ఒక పోలీసు అధికారిని ఈ సీఈఐఆర్ పోర్టల్‌కు బాధ్యతాధికారిగా నియమించడం జరిగిందని, అతనిని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సంప్రదించాలన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్‌లు అమ్మితే కొనవద్దని సూచించారు. పొగొట్టుకున్న మొబైల్స్ రికవరీ కృషిచేసినటువంటి ప్రతీ పోలీస్‌స్టేషన్ సిబ్బందిని డీసీపీ రాజమహేంద్రనాయక్ ఈసందర్భంగా అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 82మంది బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను అందించగా అందులో జనగామలో -38, నర్మెటలో 7గురు, బచ్చన్నపేటలో నలుగురు, తరిగొప్పులలో ఒకరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇద్దరు, చిల్పూర్‌లో ముగ్గురు, రఘునాథపల్లిలో ఇద్దరు, లింగాలఘణపురంలో ముగ్గురు, వర్ధన్నపేటలో ఆరుగురు, జఫర్‌గడ్‌లో ఒకరు, రాయపర్తిలో తొమ్మిదిమంది, పాలకుర్తిలోనలుగురు, కొడకండ్లలో ఒకరు, దేవరుప్పులలో ఒకరు మొత్తం 82మంది బాధితులకు డీసీపీ వారి ఫోన్‌లను అందచేశారు. కార్యక్రమంలో సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్‌ఐలు భరత్, రాజేష్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*చిట్యాల, మే 7 ప్రభాతవార్త:*



కల్యాణ లక్ష్మి పథకం ఆడపడుచుల నిరుపేద కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. మహాలక్షి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. మహాలక్షి పథకం ద్వారా సబ్సిడీపై గ్యాస్ సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి, మహిళ ఆర్థిక స్వాలంబన కోసం పాటుపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 47 మంది లబ్ధిదారులకు రూ లక్ష 116 చొప్పున మంజూరైన కళ్యాణ లక్షి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ శ్రీదేవి తాసిల్దార్ ఇమాన్ బాబా షేక్, విజయలక్షి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ దెబ్బేట అనిల్ నాయకులు గడ్డం కొమరయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, రాజమోళి, తడుక కుమార్, మూల శంకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు

### దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు

*కాళేశ్వరం, మే 7, ప్రభాతవార్త*

ఊహించింది ... చూసింది ఒకలా ఉందని, పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఫేజ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు 24బై7 మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు తెలిపారు. బుధవారం కాళేశ్వరం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్‌లు, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టుమారో అన్న పదం వాడొద్దని సూచించారు. ప్రతి రోజు చాలా ముక్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మొట్టమొదటి సారిగా జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. సివిల్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, లోపాలు రావొద్దని తెలిపారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యమని చాలా కష్టపడి 24బై7 పనులు జరగాలని ఆదేశించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను విజయవంతం చేశామని అదే స్ఫూర్తితో సరస్వతి. పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పుష్కరాలు పూర్తి అయ్యే వరకు అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ అనుమతి మలేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని, అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ప్రతి రోజు 5 వేల మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ :** 15వ ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గ్రాండ్ మానర్ లో చేయాల్సిన అవసరం ఉందని, పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లు, రహదారుల మరమ్మతులు, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారికి గ్రావెల్ వేయాలని తెలిపారు. ఇన్సినిరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 సెక్టార్లు, 18 జోన్లు గా విభజించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గోదావరిలో వైద్యుద్దీ కరణ చేయాలని తెలిపారు. గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. హారతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొననున్నందున ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు నియామకం ద్వారా పనులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. 12 మే వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద విఐపిలకు షవర్స్, బట్టలు. మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హారతి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు వీక్షించేందుకు వీలుగా పట్టణంలోని ప్రదాన కూడళ్ళలో ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.



**ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ :** మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించి మంత్రులు దిశానిర్దేశం చేసారని, పుష్కరాలు మన రాష్ట్ర పండుగ అని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. వాళ్ళు చేయలేదు... వీళ్ళు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏర్పాట్లు చేయడం మనందరి భాద్యతని ఏ ఒక్కరిదో భాద్యత కాదని టీము వర్కు గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్షి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డీఓ, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

-జిల్లా కలెక్టర్

అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే నిర్వహకులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పోరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోళ్ల చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతా వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించాలని డిమాండ్‌కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్నిశాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్‌డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డియం కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయశాఖ అధికారిణి విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే7,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో కురవి మండలం నారాయణపురం గ్రామంలో అల్లూరి కుటుంబ సభ్యులతో కలిసి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజి సేవాసమితి వ్యవస్థాపకులు కందుల నాగరాజు మానుకోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై పంజా విసిరి వారి సామ్రాజ్యాన్ని గడగడలాడించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. వారి త్యాగం, ధైర్యసాహసాలు ఎంతోమంది యువకులకు స్ఫూర్తినిచ్చాయన్నారు. అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజుకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, సంతోష్, సత్యనారాయణ, శోభన్‌బాబు, రవియాదవ్, ముకేష్, నరేష్, దిలీప్, ప్రశాంత్, యశ్వంత్, ప్రవీణ్, జనార్దన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

బయ్యారం,మే7,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని బాల్యతండాలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పివైఎల్ మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన ప్రజల హక్కుల కోసం జల్, జమీన్, జంగిల్ ఇజ్జత్ హమారా అంటూ బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా అడవి బిడ్డలతో కలిసి విల్లంబులతో యుద్ధం చేసి బ్రిటిష్ వాళ్లను తరిమికొట్టిన వీరుడన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను బూటకపు ఎన్‌కౌంటర్‌ల పేరుతో చంపివేస్తున్నారన్నారు. ఆదివాసి ప్రజల హక్కులను హరించివేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. చింత వెంకన్న, మురళి, ప్రభాకర్, నర్సింగ్, వెంకట్రాం, బిక్షం, రాజు, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

మరిపెడ,మే7,ప్రభాతవార్త:



శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం మరిపెడలో బుధవారం ఘనంగా జరిగింది. వేద పండితులు నందిగామ జనార్ధనా చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాలజ్ఞానం ప్రసిద్ధి చెందిందన్నారు. దాసరోజు రమేష్, అనుముల సుధాకర్ చారి, వెంకటేశ్వరచారి, మధు, బాలకృష్ణ, వేణు, రామానుజచారి, పుల్లయ్య, నాగేంద్రచారి, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

-విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్

మహబూబాబాద్ టౌన్,మే7,ప్రభాతవార్త:



విద్యుత్‌శాఖలో పనిచేసే ఉద్యోగులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ సూపరిం టెండెంట్ ఇంజనీర్ జె.నరేష్ అన్నారు. బుధవారం విద్యుత్ భద్రతా వారోత్సవాల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో పనిచేసే ఉద్యోగి అవసరమైన భద్రతా పరికరాలు ధరించాలన్నారు. ఒక్కసారి అప్రమత్తత కోల్పోతే ప్రమాదాలు తలెత్తె అవకాశం ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అవసరం అన్నారు. డివిజనల్ ఇంజనీర్ విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సురక్షితమైన పని శైలినే అభ్యాసంగా మార్చుకుంటే ప్రమాదాలు తగ్గిపోతాయన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజం, ప్రశాంత్, సంగీత, నవ్యశ్రీ, వెంకటేశ్వర్లు, సబ్‌ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి

మరిపెడ,మే7,ప్రభాతవార్త:



భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని మిజోరం గవర్నర్ జనరల్ డాక్టర్ విజయకుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని భూక్యతండ నివాసి మౌంటైనర్ భూక్య యశ్వంత్‌నాయక్ మిజోరం గవర్నర్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారు గతంలో అధిరోహించిన శిఖరాలపై సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌సింగ్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో ఎత్తైన పర్వతాలను అధిరోహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామి ఇచ్చారు.

## మహబూబాబాద్ వార్త



## దళారులను నమ్మి మోసపోవద్దు

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మరిపెడ,మే7,ప్రభాతవార్త:



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న అబ్బాయిపాలెం, ఎల్లంపేట తదితర గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి వెంటనే మిల్లర్లకు తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడే విధంగా సంబందిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు కావాల్సిన సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో గణేష్, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు సైదులు, సునిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి

-జిల్లా వైద్యఆరోగ్య అధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని జిల్లా వైద్యులకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ వైద్యులకు సూచించారు. బుధవారం వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ జిల్లాలో రానున్న రోజుల్లో ఎండ తీవ్రత 44డిగ్రీలకు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జాతీయ క్షయవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాది నిర్ధారణ అయితే పూర్తి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో సిజెరియన్ కాన్పులశాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తంచేస్తూ సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లతో మాట్లాడుతూ డాక్టర్లు చికిత్స మాత్రమే చేస్తారని మందులు ఇవ్వాల్సిన బాధ్యత, గడువు ముగిసిందా లేదా చూడాల్సిన బాధ్యత ఫార్మసి అధికారులదే అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్ టెక్నీషియన్‌లు రక్తపరీక్ష శాంపిల్స్ తీసి జిల్లాలోని టీ హబ్‌కు పంపించి రిపోర్టులు సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు సారంగం, సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, లక్ష్మినారాయణ, విజయ్‌కుమార్, శ్రావణ్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు రాజు, పురుషోత్తం, గీత, శారధ, ఎంపిహెచ్ఈవోలు స్వామి, లోక్య, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నర్సింహులపేట,మే 7,(ప్రభాతవార్త)

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని వంతడుపుల స్టేజి వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వేగం పెంచి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి



వెంటనే డబ్బులు పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాతావరణ పరిస్థితి కారణంగా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు,గన్ని సంచులు సిద్దంగా ఉంచాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.రవాణా చేసే సందర్భంలో లారీలు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్,ఐకెపి సీసీలు భీముడు తదితరులు ఉన్నారు.



## బ్రహ్మంగారి జీవ సమాధి ఆరాధన ఉత్సవాలు

చిన్నగూడూరు,మే7,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలో వైశాఖ శుక్ల దశమి రోజున పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవసమాధి అయిన సందర్భంగా బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు జరుపుకుంటారు. అందులో భాగంగా బుధవారం చిన్నగూడూరు మండలకేంద్రంలో విశ్వబ్రహ్మణ జెండా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక చిన్న చంద్రయ్య, వీరనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకటాచారి, జనార్ధన్, ఆంధ్ర పరిపూర్ణచారి, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

మరిపెడ,మే7,(ప్రభాతవార్త):



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులందరూ ఏకం కావాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలైన నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ వెంటనే రద్దుచేయాలని కోరుతూ ఈ నెల 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29చట్టాలను రద్దుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పని దినాల నుండి 12గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకొని కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. అసంఘటిత రంగ కార్మికులుగా హమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్‌ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమళ్లిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. గుగులోతు రాందాస్, నల్లబోయిన సాయిబాబా, సైదులు, శ్రీను, వీరన్న, రమేష్, బుచ్చిమల్లు, రమేష్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మహబూబాబాద్ టౌన్,మే7,(ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారి సాయి చరణ్‌కు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంటా ఉపేందర్, క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కన్నెం నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న 29చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, మోహన్, నూకల శ్రీను, విజయ్, రాజేష్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలి

గార్ల, మే7 (ప్రభాతవార్త):



ఛత్తీస్‌గడ్‌లోని ఖనిజసంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే నెపంతో ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మావోయిస్టులపై జరుపుతున్న కాల్పులను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో కేంద్రప్రభుత్వం చర్చలు జరిపి దేశంలో శాంతివాతావరణాన్ని నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైనికబలగాలను మోహరించి ఆదివాసీలు, మావోయిస్టులపై కేంద్రప్రభుత్వం జరుపుతున్న మారణకాండను సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలు, మావోయిస్టులపై జరుపుతున్న ధమనకాండను తీవ్రంగా ఖండించారు. ఈధమకాండను నిలిపివేసేంత వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరిపి దేశంలో శాంతిని నెలకొల్పాలని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల9న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాలవెంకన్న, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమక్రసి నాయకులు మాలోత్ మాన్య, గౌనిభద్రయ్య, ఇర్రిరవి, ప్రజాసంఘాల నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, గణేష్, నాగేంద్రపవన్ కుమార్, తదితరులున్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, మే 7, (ప్రభాతవార్త)



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం, మధ్యాహ్నభోజనం ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులకు దుస్తులు ఎండిఎం పోషకాలు కలిగిన మెనూ పాటిస్తూ ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ట్రిపుల్ ఐటిటి అవకాశం, డిజిటల్ తరగతి గదులు, అటల్ టింకరింగ్ ల్యాబ్ వంటి అత్యాధునిక సౌకర్యాలను కల్పిస్తామన్నారు. పాఠశాలలో ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు దీటుగా కృషి చేస్తారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలకు రావాలని అవగాహన కల్పించారు.

## చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి

నర్సింహులపేట, మే 7,(ప్రభాతవార్త



చిన్న పిల్లలకు టీకాలు తప్పనిసరి వేయించాలని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ సుజాత అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఉప కేంద్రంలో గర్భిణీలకు,చిన్న పిల్లలకు టీకాలను అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య ఆదేశాల మేరకు ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు.పోషకాహారం,వడదెబ్బ తీవ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి అన్వేష్,ఏఎన్ఎంలు ,కృష్ణవేణి,ఆశాలు జ్యోతి,వెంకటలక్ష్మి మృ.సరస్వతి తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

నెల్లికుదురు,మే 7, (ప్రభాత వార్త

మండల కేంద్రంలోని శ్రీ గోదాదేవి సహిత శ్రీ రంగనాయక స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూపాయలు 50,000 మరియు శివాలయ పునర్నిర్మాణానికి 50వేల రూపాయలు కమిటీ సభ్యులు అందరూ కలిసి విరాళంగా ఇవ్వనైనది కమిటీ అధ్యక్షులుగా రత్నపురపు యాకేష్, గౌరవ అధ్యక్షులుగా కావటి కొమురయ్య మరియు కావటి పిచ్చయ్య, మూల పుల్లారెడ్డి మరియు మద్ది వెంకన్న మామిడాల రాజు బొమ్మరాతి నాగన్న,కందగట్ల అశోక్, రత్నపురం బ్రహ్మయ్య గౌరవ సభ్యులు రెడ్డి సంఘం గౌరవ సభ్యులుగా వెన్నెన్న సుధాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు



## గూడూరు గుడిలో బ్రహ్మోత్సవ సందడి

### నేటి నుండి అధ్యయనోత్సవాలు

### 12న స్వామి వారి కళ్యాణోత్సవం

### 14 వరకు కొనసాగనున్న ఉత్సవాలు

*గూడూరు, మే 7, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 8 నుండి 14 వరకు స్వామి వారి అధ్యయన, బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అనేక సంవత్సరాల క్రితం చోళుల కాలంలో నిర్మించినట్లుగా చెపుతున్న ఆలయంలో కొలువుదీరి ఉన్న లక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రతి యేట వైశాఖ శుద్ధ ఏకాదాశి నుండి తొమ్మిది రోజుల పాటు నిర్వహించడం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఒకప్పుడు కొమ్మాల, కురవి జాతరలకు ధీటుగా గూడూరులో కూడా బ్రహ్మోత్సవాల సందర్భంగా 'దేవునిపెళ్లి' పేరుతో పెద్దెత్తున జాతర జరిగేది. ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయ పరిసరాలు భారీ భక్త జనసందోహంతో కిటకిటలాడేవి. క్రమేణా ఆ ప్రాభవం తగ్గుముఖం పడుతూ వచ్చినప్పటికీ బ్రహ్మోత్సవాల ఆనవాయితిని మాత్రం క్రమం తప్పకుండా కొనసాగిస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తుల సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చురుకుగా ముందుకు కదులుతోంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 8 నుండి మూడు రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. ఈ మూడు రోజులు నాలాయిర దివ్య



ప్రబంధ పారాయణంతో పాటు నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఈనెల 11 నుండి ధ్వజారోహణ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నారు. రోజుకొక సేవతో స్వామి వారి పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు అంటే ఈనెల 12 రాత్రి 8 గంటలకు స్వామి వారి తిరుకళ్యాణోత్సవం జరగనుంది. ఈనెల 13న సాయంత్రం బండ్లు తిరుగుడు వేడుక, ఆ తర్వాత ఆలయంలో గరుడముద్ద కార్యక్రమం నిర్వహిస్తారు. తెల్లవారి 14న వేకువజాము నుండే దోపుసేవ, వసంతోత్సవం నిర్వహించి మధ్యాహ్నం పాకాల వాగు వద్ద స్వామి వారి చ క్రస్నాన వేడుక, అదేరోజు సాయంత్రం ద్వాదశ వాహన సేవలు, శ్రీపుష్పయాగంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలకనున్నారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.




## భారత సైనిక పాటవం అమోఘం

*గూడూరు, మే 7, ప్రభాతవార్త*

ఉగ్రవాదుల స్థావరాలను మట్టుబెట్టడంలో భారత సైన్యం ప్రదర్శించిన



ప్రతిభ అమోఘమని, ఇది దేశ ప్రజలందరికి గర్వకారణమని బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేది కాదని, ఉగ్రవాదం అంతం కావాల్సిందేనని అన్నారు. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడుల చేసిందో అంతే ప్రమత్తంగా దేశ రక్షణలో తామెవరికీ తీసిపోమన్న విధంగా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మంచినీటి పైపులైన్ విస్తరణ పనులు ప్రారంభం

*గూడూరు, మే 7, ప్రభాతవార్త*

ఒకప్పుడు గూడూరు పట్టణానికి రక్షిత మంచినీటి సరఫరా కొరకు ప్రధాన వనరుగా ఉన్న బొమ్మాయికుంట పైపులైన్ పునరుద్దరణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈమేరకు తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌రావు, ఎంపిడిఓ వీరస్వామిలతో పాటు స్థానిక అధికార పార్టీనాయకులు కొబ్బరికాయలు కొట్టి ఈ పనులను లాంఛనంగా ప్రారంభించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ప్రారంభించిన తర్వాత బొమ్మాయికుంట బావి పైపులైన్ (బావి నుండి ఓహెచ్ఎస్ఆర్ వరకు)వాడకం దాదాపు పదేళ్లుగా నిలిచిపోయింది. అప్పటి ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా బావికి అమర్చిన విద్యుత్ మోటార్లు కూడా తొలిగించారు. నిరంతర నిర్వహణ లేని కారణంగా బొమ్మాయికుంట పైపులైన్ దెబ్బతిని పనికిరాకుండా తయారైపోయింది. పట్టణంలోని ఆవాస ప్రాంతాలకు రోజు విడిచి రోజు మంచినీరు అందిస్తున్న క్రమంలో దీనిని అధిగమించేందుకు బొమ్మాయికుంట బావి పైపులైన్ అవసరం గురించి స్థానిక అధికారపార్టీ నాయకులు కొమ్మాలునాయక్, శ్రీపాల్‌రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి తీసుకుపోగా నెల రోజుల క్రితం ఆయన స్వయంగా బావిని సందర్శించి పైపులైన్ అవసరాన్ని పరిశీలించారు. పైపులైన్ పునరుద్దరణ ప్రాధాన్యతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే పైపులైన్ పనులకు నిధులు మంజూరు చేస్తామని అక్కడికక్కడే ప్రకటించారు. ఆ తర్వాత ఇందు కొరకు రూ.14 లక్షలు కూడా తన సిడిపి నుండి కేటాయించగా పైపులైన్ నిర్మాణ పనులను బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, వీరస్వామి, మిషన్ భగీరథ డిఇ, ఎఇ, పంచాయతి కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం మావోయిస్టులతో బేశరత్తుగా శాంతి చర్చలు జరపాలి

### ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

*కొత్తగూడ మే 07 ప్రభాత వా*

ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న అత్యాకాండను వెంటనే నిలిపివేయాలని కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి పోవాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అధ్యక్షతన తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగారును వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మద్యభారతంలో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లని వెంటనే ఆపాలని వారు అన్నారు. మద్య భారత ప్రాంతంలో ఉన్న విలువైన ఖనిజ నిక్షేపాలను సహజ వనరులను బహుళ జాతి సామ్రాజ్యవాద కంపెనీలకు కట్టబెట్టడం కోసం ఈరోజు అమాయక ఆదివాసి ప్రజలపై కేంద్ర బలగాలతో తీవ్రమైన నిర్బంధకాండం కొనసాగిస్తూ వారు జీవించే హక్కును కాలరాసే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు కోరారు. ఇప్పటికైనా బిజెపి కేంద్ర ప్రభుత్వం భేషరతుగా మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఇడంపాక శ్రీశైలం, గజ్జి సోమన్న, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాళ్లపెల్లి ప్రభాకర్, ఈసం రామస్వామి, ఈక రవి, తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్ నుండి మండల అధ్యక్షులు పూనెం సందీప్, కార్యదర్శి మల్లెల సారయ్య, టిఆర్ఎస్ పార్టీ నుండి మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, భూపతి తిరుపతి, హస్తం ఎల్లయ్య, పిడబోయిన వీరస్వామి లు పాల్గొన్నారు.




## పంట సాగులో మెళుకువలు పాటించాలి

*గూడూరు, మే 7, ప్రభాతవార్త*

వానాకాలం పంటల సాగుకు సిద్దమయ్యే రైతులు విత్తనాల ఎంపిక, పంట మార్పిడి, నీటి పొదుపు వంటి అంశాల్లో కొన్ని మెళుకువలు పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి, జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమం కింద గూడూరు శివారులోని రైతు వేదిక భవనంలో బుధవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. రైతులు పంట మార్పిడి విధానం చేపట్టడంతో పాటు సేంద్రీయసాగుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. విత్తనాల ఖరీదు సమయంలో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని దుకాణదారుడి నుండి విధిగా రశీదులు పొంది వాటిని భద్రపరచుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా ఆయిల్‌ఫామ్, కురగాయల సాగు చేపట్టాలన్నారు. సాగుకు ముందు ప్రతిరైతు మట్టి పరీక్షలు చేయించాలని, భూసారం కొరకు పచ్చిరొట్ట సాగు విధానం అవలంబించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, ఇ రాంబాబులతో పాటు డిహెచ్ఎస్ఓ మరియన్న, ఎడిఎ శ్రీనివాసరావు, ఎఓ అబ్దుల్‌మాలిక్‌లు పంటల సాగుకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కలిగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎఇఓలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇడ్లు

### మాజీ ఎంపీపీ సువర్ణపక సరోజనజగ్గరవు

*గంగారం మే07ప్రభాతవార్త*

గంగారం మండలం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని గంగారం మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకంలో ఇళ్లనిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీలు సూచనలు, నిబంధనలు ప్రకారం సర్వే పరిశీలన చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు సూచించారు. గంగారం మండలం లో ఇందిరమ్మ ఇల్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనలు, నిబంధనలు ప్రకారమే పంచాయతీ రాజ్, హౌసింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పనిచేసి



ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని గంగారం మాజీ ఎంపీపీ అన్నారు. మండలంలో కొంతమంది అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మరో సారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు, లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు హెచ్చరించారు.

# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు

**పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ప్రభాత వార్త వాజేడు





రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు నాలుగు కోట్ల రూపాయలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 1 కోటి 50 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎడ్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 3 కోట్ల రూపాయలతో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, మండలం లోని నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, ఇంటి పత్రాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు



నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.......... ....... ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. భద్రాచలం శాసన సభ్యులుతెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు, మండలంలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, మండలం లోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పి ఎ సి యస్ అధ్యక్షులు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రాంత్, ప్రసాద్ రాజు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**-గృహ నిర్మాణ కార్పోరేషన్ ఎండి వి.పీ.గౌతమ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అలాగే దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, ఇందిరమ్మ ఇళ్లు 600స్క్వేర్ ఫీట్ కన్నా ఎక్కువ కాకుండా, 400స్క్వేర్ ఫీట్‌కన్నా తక్కువ కాకుండా ఇళ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఒక దఫా డబ్బులు కూడా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయ్యిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి నూతన పద్ధతులు (కొత్త టెక్నాలజీ) లను ఉపయోగించాలని, వాటిపై అవగాహన పెంపొందించాలని సూచించారు. ఒకటో విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి బాగుందని, పెండింగ్ లో



ఉన్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు సర్వే చేసిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల అర్హుల ఎంపిక కోసం చేపట్టిన సర్వేను వేగవంతం చేయాలన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ కింద పైలట్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల మంజూరుకు పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. అంతకుముందు జిల్లాలోని లింగాలఘనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ సందర్శించి, పరిశీలించారు. అలాగే జిల్లా కేంద్రంలోని వార్డు నంబర్1లో, లింగాల ఘనపురం మండలంలోని వనపర్తి గ్రామంలో నిర్వహిస్తోన్న రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను తనిఖీ చేశారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో గల మోడల్ ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, సకాలంలో లబ్ధిదారులకు ఇళ్లను అందించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఫార్మాట్ పత్రంతో వివరాలను పక్కాగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా నిర్వ హించాలని, ఆ పత్రా లను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రప రచాలని ఆదేశించారు. ఈ పరిశీలన, సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరాం, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.










# కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ ను జయప్రదం చేయండి.

**ఎంసి పి ఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

*.శాయంపేట,మే 7,(ప్రభాతవార్త)*



తెలంగాణ సాయుధ పోరాటయోధులు, మాజీ శాసనసభ్యులు దివంగత మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా బుధవారం శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామంలో కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు.2025 మే 12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూన్న సందర్భంగా కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఎం సిపిఐ (యు) పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హంస రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐ(యు) వ్యవస్థాపకులు,కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని, ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని పేర్కొన్నారు.అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని,అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీల రవీందర్,మండల నాయకులు ఎండి ఉస్మాన్, పెంట తిరుపతి,కూసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంటను ఆక్రమించిన వారిపై కేసు

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల బూరుగుకుంటను సబ్బనవేని వనిత భర్త అంజయ్య ఇద్దరు కలిసి కుంటను ఆక్రమించి మత్తడి ధ్వంసం చేశారని, నీటిపారుదలను ఆపివేశారని నీటిపారుదల శాఖ ఏఈఈ గంట రాజేష్ కన్నా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదు మేరకు వారిపై కొడిమ్యాల ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# కుంభకోణాలకు అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

*మే 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:బుధవారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత !! మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూనిధులు, ఆర్థిక స్థితి బాగాలేదంటూనే కాంగ్రెస్ నాయకులు కుంభకోణాలకు, అవినీతికి పాల్పడుతున్నారు.అన్ని శాఖల్లో అవినీతికి పాల్పడుతూ... నేడు అన్నదాతలను కాంగ్రెస్ మోసం చేస్తోంది.రైతు పండించిన పంటల అమ్మకాల్లోనూ అవినీతికి పాల్పడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన రైతులు గాలి మాటలు... చేతి వాటాలు...గాలిలో వచ్చారు... ఏసీల్లో రివ్యూలు పెట్టారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోల్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు... కానీ గ్రేడింగ్ మిషన్లు, టార్పాలిన్లు, మ్యాచర్ మిషిన్లు, కాంటా మిషన్ల కొనుగోళ్లకు సంబంధించిన టెండర్లను తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ ఇప్పుడు పిలిచింది...కాంగ్రెస్ మంత్రులు గాలిలో తిరుగుతూ గాలి మాటలు చెబుతున్నారు...ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడు తున్నది. ప్రభుత్వం నిరక్ష ్యంల్లి వల్ల రైతులు కల్లాల వద్ద పడిగాపులు కాస్తూన్నారు.ధాన్యం కొనుగోలు పరికరాల టెండర్లలలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు కుంభకోణాలకు పాల్పడుతున్నారు.కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని చెప్పుకునే ప్రభుత్వం అందుకు సంబంధించిన పరికరాల కొనుగోలు టెండర్లను ఆలస్యంగా ప్రారంభించడమే కాకుండా అవినీతికి పాల్పడుతున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ఇతర రాష్ట్రాల ధాన్యం దిగుమతి జరుగుతుంది...బోనస్ కోసం ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని తీసుకువస్తూ ప్రభుత్వానికి అమ్ముతున్నారు..రైతులకు బోనస్ ఎగువేత కోసం కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేస్తూన్నారు.రైతులకు అన్యాయం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారు.సిసిఐ పత్తికొనుగోలులో జరిగిన అక్రమాల పైన స్థానిక ఎమ్మెల్యే లు మంత్రులు ఎందుకు స్పందించడం లేదు ఇందులో మీ హస్తం ఉన్నట్లు భావించవచ్చునా..? సీసీఐ పత్తికొనుగోలులో జరిగిన మూడు వేల కోట్ల కుంభకోణం పైన రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది. ధాన్యం కొనుగోలులో రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# భూ సమస్యను పరిష్కరించడమే లక్ష్యం

**అదనపు కలెక్టర్ వీరారెడ్డి.**

*ఆత్మకూరు(ఎం) మే 7 ప్రభాతవార్త:*

భూ సమస్యలను పరిష్కరించడంమే లక్ష ్యంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వీరారెడ్డి అన్నారు. భూభారతి చట్టం అమలు నేపథ్యంలో జిల్లాలో పైలట్ మండలం ఆత్మకూర్(ఎం)లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మూడవ రోజు బుధవారం పల్లెర్ల, సింగారం గ్రామాలలో సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి రెండు గ్రామాలలో సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలపై అవగాహన వస్తుందన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈనెల 15వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉంటాయని, భూ సమస్యలు ఉన్నవారు సదస్సులలో పాల్గొని దరఖాస్తులను సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం గ్రామాల్లోకి అధికారులే వచ్చి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, సాదా బైనామా, హద్దుల నిర్ధారణ తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి నిర్దేశిత కడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడవరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో పల్లెర్లలో 16, సింగారంలో 02 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం తాసిల్దార్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్ రావు, పాండు, సర్వే స్వప్న, తాజా మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమూర్తులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

**న్యాయమూర్తులుగా ఎన్నికైన వారికి వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ లో సన్మానంబార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ పులి సత్యనారాయణ**

*మే 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



నానాటికి పెరుగుతున్న నేరాలు, మోసాల సమాజంలో న్యాయమూర్తులు సామాజిక దృక్పథంతో ఉండాలని, త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ లు అన్నారు. ఇటీవల వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి న్యాయమూర్తులుగా ఎన్నికైన గంగిశెట్టి ప్రసీద, ధారా సాయి మేఘన, అంబటి ప్రణీత లకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో వారికి అభినందలు తెలిపి శాలువాలతో సత్కరించి మెమంటోలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిపై మక్కువతో ఎంతో కష్టపడి చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎన్నికవడం గొప్ప విషయమని, దేశంలోనే వరంగల్ బార్ న్యాయవాదులకు ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడ పని చేసిన ఎందరో న్యాయవాదులు, న్యాయమూర్తులు ఉన్నత శిఖరాలకు ఎదిగారని అలాంటి చరిత్రను నూతనంగా ఎదిగిన న్యాయవాదులు నిలబెట్టాలని, బాధితులకు అండగా త్వరితగతిన న్యాయమూర్తుల తీర్పులు ఉండాలని సూచించారు. ఎందరో త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణ ఏర్పడడం వల్లనే తెలంగాణలో న్యాయమూర్తులుగా ఎన్నికయ్యే అవకాశాలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువగా న్యాయమూర్తులుగా ఎన్నికవడం కోసం నూతనంగా ఎన్నికైన న్యాయవామూర్తులు వారి వంతు సహకారం అందివ్వాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన న్యాయమూర్తులు మాట్లాడుతూ బార్, బెంచి సంబంధాలను స్నేహపూర్వకంగా నిర్వహించి సీనియర్ న్యాయవాదులు సూచనలను పాటించి వరంగల్ ఖ్యాతిని నిలబెట్టి బాధితులకు అండగా తీర్పులు వచ్చేవిధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు డి రమాకాంత్, కొత్త రవి, బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శశిరేఖ, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, కె నరసింహారావు, చిల్ల రాజేంద్ర ప్రసాద్, ఐత ప్రసాద్, వొద్దిరాజు గణేష్, గుడిమల్ల రవి కుమార్, ఆశీర్వాదం, లడె రమేష్, సిరిమల్ల అరుణ, మంగినపల్లి సదాశివుడు, సాంబశివరావు, వొద్దిరాజు వెంకటేశ్వరరావు, నాగేంద్ర చారి, రామగోని నరసింగరావు, ఇజ్జగిరి సురేష్, పూస శ్రీనివాస్, కె వి కె గుప్త, గునిగంటి శ్రీనివాస్, అల్లం నాగరాజు, మైదం జైపాల్, ముసిపట్ల శ్రీధర్, వెంకటేష్, స్వాతి, తోట అరుణ, వేద కుమారి, సునీల్, చింతా నిఖిల్, శివకుమార్ యాదవ్, సాయిని నరేందర్, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరం

*నూతనకల్..మే07 ప్రభాతవార్త..*

సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల పరిధిలోని మార్చిన పెల్లి గ్రామానికి చెందిన ఉప్పుల ఐలయ్య గుగులో బీమా నాయక్ లకు. చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరము అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు ములకలపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.